# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

01.01.2026 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 179 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


# 'దండుకునే' పాళ్యం!

## అనూహ్య మలుపులు తిరిగిన 'హనీ ట్రాప్' ఉదంతం

### ప్రకంపనలు సృష్టించిన 'నేటి సాక్షి' కథనం



- నిందితులందరినీ తమదైన శైలిలో విచారించిన పోలీసులు
- పట్టుబడ్డ వారూ-పట్టించిన వారూ అందరూ 'పత్తిత్తులేనంట'!
- పూచీకత్తుపై బయటకొచ్చిన 'ముగ్గురు నిందితులు' ఎస్కేప్?
- సీరియస్సైన ఎస్పీ? రంగంలోకి దిగిన డీఎస్పీ?
- సిన్సియర్‌గా తాటతీస్తూ.. కూపీలాగుతున్న సిఐ!
- విచారణలో ఆసక్తికర విషయాలు వెల్లడి?
- కేసు బలోపేతానికి రాష్ట్ర ముఖ్య సలహాదారు నుంచి ఒత్తిడి?
- మెట్‌పల్లిలో అసలు ఏం జరుగుతోందని సర్వత్రా చర్చ!

**నేటి సాక్షి, కోరుట్ల :** సెక్సీ మాటలతో 'కవ్వించి'.. సెల్ కెమెరాలో 'బంధించి'.. అన్న శీర్షికన 'నేటి సాక్షి'లో ప్రచురితమైన కథనం ప్రకంపనలు సృష్టించింది.! ఈ 'హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్ల' ముఠాను మెట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న వైనం ఒక్క 'నేటి సాక్షి' దినపత్రికలో మాత్రమే ప్రచురితం కావడంతో ఈ కథనాన్ని చదవడానికి ప్రజలు అధిక సంఖ్యలో ఆసక్తి చూపారు. కాగా..ఇక అసలు విషయానికి వస్తే ఈ 'హనీ ట్రాప్' ఉదంతం మంగళవారం అనూహ్య మలుపులు తిరిగింది. పూచీకత్తు మీద సోమవారం రాత్రి నిందితులు బయటకొచ్చి మంగళవారం అందరూ పోలీసు స్టేషన్‌కు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉండగా అందులో ఎ-1.. ఎ-2..లు మాత్రమే విచారణకు హాజరు హాజరయ్యారు. మిగిలిన ఎ-3.., ఎ-4.. ఎ-5.. ఎ-6లు ఎస్కేప్ అయ్యారు. ఈ విషయం జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ చెవిన పడడంతో ఆయన సీరియస్సై స్థానిక పోలీసులను తీవ్రంగా మందలించడంతో 'హనీ ట్రాప్' ఉదంతం మరింత సీరియస్ మ్యాటరైంది. వెంటనే స్థానిక డిఎస్పీ రాములు రంగంలోకి దిగి స్వయంగా ఎ-1.. ఎ-2ను తమదైన శైలిలో విచారించారు.

మిగతా 5 లో

## బయటపడ్డ భారీ 'హనీ ట్రాప్' ముఠా

ముగ్గురు నిందితుల అరెస్ట్, ముగ్గురు పరారీ

14






# మారాలి మనం మారాలి గమనం

## కొత్త ఏడాదిలో సరికొత్త లక్ష్యాలతో ముందుకెళ్దాం!

- మనసు మార్చుకుందాం.. మనిషిగా గెలుద్దాం
- కొత్త జీవితానికి శ్రీకారం చుడదాం
- నిన్నటి పాఠం.. నేటి ఆచరణ.. రేపటి విజయం
- చెడు అలవాట్లకు గుడ్ బై చెబుదాం
- ఒత్తిడి లేని జీవితం.. ఆనందాలకే అంకితం

కాలచక్రం గిర్రున తిరిగింది. మరో కొత్త మజిలీకి చేరుకున్నది. 2025 జ్ఞాపకాలను వెనక్కి నెడుతూ.. సరికొత్త ఆశలతో '2026' మన ముంగిట నిలిచింది. అయితే కేవలం క్యాలెండర్ మారితే సరిపోదు.. మన క్యారెక్టర్, మన ఆలోచనా విధానం కూడా మారాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో 2026లో విజయం సాధించడానికి కొన్ని విషయాలనుతప్పక పాటించాల్సి ఉంటుంది.

వివరాలు 2లో

## బైబై 2025.. వెల్కమ్ 2026

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల

2



# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్‌పై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ



**హైదరాబాద్, డిసెంబర్ 31:** రాష్ట్రంలో ఎరువుల సరఫ రాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతుల లో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూ రియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలి పారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు.

మిగతా 2 లో



## ఇంటర్ మ్యాథ్స్‌లో ఇంటర్నల్స్

వచ్చే ఏడాది నుంచి అమలుకు బోర్డు కసరత్తు

2

## యూట్యూబర్ అన్వేష్‌పై పోలీస్ కేసు

- హైదరాబాద్, ఖమ్మంలో కేసులు నమోదు

2



# హ్యాపీ న్యూఇయర్

- ఐఏఎస్‌లతో సీఎం న్యూ ఇయర్ సందడి
- బేగంపేట క్లబ్‌లో ఘనంగా వేడుకలు
- అధికారులు, వారి కుటుంబ సభ్యులకు సీఎం శుభాకాంక్షలు

2




## సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సజీవ దహనం

ఆరుగురు మహిళలకు జీవితఖైదు

2

## పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

విభజన చట్టం ప్రకారం వస్తువుల పంపిణీ



2

జాత్యహంకారం సమాజానికి పట్టిన

## అంటువ్యాధి

- ఎంజెల్ చక్మ హత్యపై కేటీఆర్ ఆవేదన



## కాంగ్రెస్ ముక్త్ భారత్ కోసం కృషి

- మా తదుపరి లక్ష్యం తెలంగాణయే
- కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్

.. వివరాలు 3లో





# యూట్యూబర్ అన్వేష్‌పై పోలీస్ కేసు

**హైదరాబాద్, ఖమ్మంలో కేసులు నమోదు**

**హైదరాబాద్, డిసెంబర్ 31:** యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్‌లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు. దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఖమ్మం అర్బన్ పోలీసులు వెల్లడించారు.

# ఇంటర్ మ్యాథ్స్‌లో ఇంటర్నల్స్

**వచ్చే ఏడాది నుంచి అమలుకు బోర్డు కసరత్తు**

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ఇంటర్మీడియెట్ మ్యాథమెటిక్స్ పరీక్షల విధానం, సిలబస్‌లో ఇంటర్ బోర్డు భారీ మార్పులు చేస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'కొత్త లెక్క'లను అమలు చేయబోతోంది. ఇప్పటి వరకు మ్యాథ్స్ పేపర్ అంటే 75 మార్కులకు రాత పరీక్ష ఉంది. వచ్చే ఏడాది నుంచి ఇది మారనుంది. సీబీఎస్ఈ తరహాలో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని తీసుకురావాలని బోర్డు నిర్ణయించింది. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి థియరీ పరీక్షను 60 మార్కులకు కుదించనున్నారు. మిగిలిన 15 మార్కులను 'ఇంటర్నల్స్'కు కేటాయించనున్నారు. అంటే కాలేజీల చేతిలో ఈ 15 మార్కులు ఉండ నున్నాయి. విద్యార్థి సామర్థ్యం, ప్రాజెక్టులు, అటెండెన్స్ వంటి అంశాల ఆధారంగా ఇంటర్నల్స్‌లో మార్కులు వేస్తారు. దీంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్ ఒకేలా ఉంది. రెండు పేపర్లకు వచ్చే 150 మార్కులను శాతంగా తీసుకొని వంద మార్కులకు కుదించారు. ఇకపై ఈ విధానానికి చెక్ పడనున్నది. ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్‌ను వంద మార్కులకు నిర్వహించనున్నారు. ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు వేర్వేరుగా ప్రశ్నపత్రాలు రూపొందించనున్నారు. కామర్స్ బ్యాక్ గ్రౌండ్ ఉండే ఎంఈసీ వాళ్లకు వారి సబ్జెక్టులకు ఉపయోగపడేలా మ్యాథ్స్ సిలబస్ ను రూపొందించనున్నారు. అలాగే, పరీక్షల విధానంతో పాటు సిలబస్‌లోనూ మార్పులు జరగనున్నాయి. ప్రస్తుతం మ్యాథ్స్ బీలోనే ఎక్కువ మంది ఫెయిల్ అవుతున్నారు. దీన్ని గమనించిన ఇంటర్ బోర్డు.. మ్యాథ్స్ బీ పాఠ్య పుస్తకంలోని కొన్ని కఠినమైన చాప్టర్లను మ్యాథ్స్ ఏలోకి మార్చాలని డిసైడ్ అయింది. ఈ మార్పులన్నీ వచ్చే విద్యా సంవత్సరం నుంచే పక్కాగా అమలు కానున్నాయి.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల**

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సజీవదహనం

**ఆరుగురు మహిళలకు జీవితఖైదు**



**జగిత్యాల, డిసెంబర్ 31:** ఓ సాఫ్ట్‌వేర్ సజీవదహనం కేసులో జగిత్యాల జిల్లా న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. ఆరుగురు మహిళలకు జీవిత ఖైదుతో పాటు పదివేల చొప్పున జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే...హైదరాబాద్‌లోని అల్వాల్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు రాచర్ల పవన్‌కుమార్(38) సజీవదహనం కేసులో జగిత్యాల జిల్లా న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. మృతుడి భార్యతో పాటు మరో ఐదుగురు మహిళలకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. జగిత్యాలకు చెందిన విజయ్.. కొండగట్టుకు దాదాపు 1.5 కిలోమీటర్ల దూరంలో మంజునాథ ఆలయాన్ని, దాని పక్కనే కుటీరాన్ని నిర్మించుకున్నారు. విజయ్ తమ్ముడు జగన్ అనారోగ్యంతో మృతి చెందారు. విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బావ పవన్‌కుమార్, భార్య కృష్ణవేణితో కలిసి 2020 అక్టోబరు 28న రాత్రి మంజునాథ ఆలయానికి చేరుకున్నారు. పవన్‌కుమార్ చేతబడి చేయించి తన భర్తను చంపించాడనే అనుమానంతో అక్కడే ఉన్న జగన్ భార్య సుమలత బంధువులతో కలిసి అతన్ని కుటీరంలోని ఓ గదిలో బంధించింది. అందరూ కలిసి.. పవన్ ఒంటిపై పెట్రోలు పోసి నిప్పంటించారు. పోలీసులు వచ్చి గది తాళం తీసే సరికే పవన్‌కుమార్ పూర్తిగా దహనమయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. పవన్ కుమార్ భార్య కృష్ణవేణితో పాటు మరో ఐదుగురి మహిళలను నిందితులుగా చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన జగిత్యాల మొదటి అదనపు న్యాయమూర్తి ఎస్.నారాయణ ఆరుగురు మహిళలకు జీవిత ఖైదు, రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు.

# మారాలి మనం.. మారాలి గమనం

- కొత్త ఏడాదిలో లక్ష్యాలతో ముందుకెళ్దాం!
- మనసు మార్చుకుందాం.. మనిషిగా గెలుద్దాం
- కొత్త జీవితానికి శ్రీకారం చుడదాం
- నిన్నటి పాఠం.. నేటి ఆచరణ.. రేపటి విజయం
- చెడు అలవాట్లకు గుడ్ బై చెబుదాం
- ఒత్తిడి లేని జీవితం.. ఆనందాలకే అంకితం

**వెల్కమ్ 2026**




**హైదరాబాద్, డిసెంబర్ 31:** కాలచక్రం గిర్రున తిరిగింది. మరో కొత్త మజిలీకి చేరుకున్నది. 2025 జ్ఞాపకాలను వెనక్కి నెడుతూ.. సరికొత్త ఆశలతో '2026' మన ముంగిట నిలిచింది. అయితే కేవలం క్యాలెండర్ మారితే సరిపోదు.. మన క్యారెక్టర్, మన ఆలోచనా విధానం కూడా మారాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో 2026లో విజయం సాధించడానికి కొన్ని విషయాలనుతప్పక పాటించాల్సి ఉంటుంది.

**గతానికి వీడ్కోలు.. చెడు అలవాట్లకు చరమగీతం**

కొత్త ఇల్లు కట్టుకునే ముందు పాత సామాను క్లీన్ చేసినట్టే, కొత్త సంవత్సరంలో అడుగుపెట్టే ముందు కొన్నింటిని వదిలించుకోవాలి. 'రేపు చేద్దాం' అనే వాయిదా పద్ధతిని వదిలేద్దాం. జరగని దాని గురించి భయపడుతూ కూర్చోవడం కంటే, జరుగుతున్న పనిపై దృష్టి పెడదాం. ఫోన్లు, సోషల్ మీడియాకు బానిసలవడం మానేసి, నిజమైన మనుషులతో గడుపుదాం.

**2026 హెల్త్ మంత్ర**

డబ్బు ఎంత ఉన్నా, ఆరోగ్యం లేకపోతే అది వృథానే. ఇందుకోసం మన శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుందాం. రోజుకు కనీసం 30 నిమిషాల నడక లేదా వ్యాయామం తప్పనిసరి చేసుకుందాం. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమే. రోజుకు 10 నిమిషాల ధ్యానం ఒత్తిడిని మాయం చేస్తుంది.

**సక్సెస్ సీక్రెట్: 'అప్ గ్రేడ్' అవ్వాల్సిందే!**

ప్రపంచం వేగంగా మారుతోంది. పాత పద్ధతులతో కొత్త విజయాలను సాధించలేం. మన రంగానికి సంబంధించిన ఒక కొత్త నైపుణ్యాన్ని నేర్చుకోవడం ద్వారా మన విలువను పెచుకుందాం. ఖర్చులను తగ్గించుకుని, పొదుపును పెంచుకోవడం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధిద్దాం.

**అనుబంధాలే ఆస్తి**

కెరీర్ పరుగులో పడి కుటుంబాన్ని, స్నేహితులను మర్చిపోవద్దు. వారితో గడిపే సమయమే మనకు నిజమైన రీఛార్జ్. ద్వేషం, కోపం వంటి భావోద్వేగాలను వదిలేసి, క్షమించే గుణాన్ని అలవర్చుకుంటే మనశ్శాంతి మన సొంతమవుతుంది.

**అద్భుతంగా తీర్చిదిద్దుకుందాం..**

2026 కేవలం ఒక సంఖ్య కాదు.. అది ఒక అవకాశం. "గడిచిన కాలాన్ని మార్చలేం.. కానీ రాబోయే కాలాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకోగలం." అందరికీ మంచి జరగాలని, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ.. **వెల్కమ్ 2026..**

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డిఏపీ, కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే



ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.



# హ్యాపీ న్యూఇయర్

**ఐఏఎస్‌లతో సీఎం న్యూ ఇయర్ సందడి**

**బేగంపేట క్లబ్‌లో ఘనంగా వేడుకలు**

**హైదరాబాద్, డిసెంబర్ 31 :** నూతన సంవత్సరాగమనాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని బేగంపేట ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో మంగళవారం రాత్రి వేడుకలు అంబరాన్నంటాయి. ఈ ఆనందోత్సాహాల నడుమ జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. నిత్యం పాలనాపరమైన బిజీ షెడ్యూల్స్‌తో గడిపే ఐఏఎస్ అధికారులు, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఒకే వేదికపైకి చేరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డికి అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం.. సీనియర్ అధికారులు, అసోసియేషన్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారికి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఏడాది రాష్ట్ర అభివృద్ధిలో అధికారులు మరింత క్రియాశీలకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు, రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. క్లబ్ ప్రాంగణమంతా పరస్పర శుభాకాంక్షలు, కరచాలనాలతో పండుగ వాతావరణం నెలకొంది.

# హైదరాబాద్ నగరాన్ని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం


**జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్**



**హైదరాబాద్, డిసెంబర్ 31:** పరిశుభ్రతలో హైదరాబాద్ మహానగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యంగా 2026లో పనిచేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. 2025 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకు సాధించిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు పరిధి విస్తరించిన క్రమంలో 300 వార్డుల నుంచి రోజుకు 9 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందన్నారు. చెత్త నిర్వహణకు కొత్త డంపింగ్ యార్డుల కోసం భూసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు పారిశుద్ధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తామని వివరించారు. గ్రేటర్‌లో పారిశుద్ధ్యం సహా వివిధ అభివృద్ధి పనులు, పరిపాలన అంశాలపై సమగ్ర వివరాలు వెల్లడించిన ఆర్వీ కర్ణన్.. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.3వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. అందులో లక్ష మంది.. కట్టాల్సిన ఆస్తి పన్ను కంటే తక్కువగా చెల్లిస్తున్నట్టు గుర్తించామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే నగర పౌరులు తమ ఆస్తి పన్ను నేరుగా జీహెచ్ఎంసీ వెబ్ సైట్, యాప్ ద్వారా చెల్లించవచ్చని సూచించారు. నగరంలో రవాణా సదుపాయం మరింత మెరుగుపర్చేందుకు పెండింగ్ లో ఉన్న ఫ్లైఓవర్లను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని, హెచ్ సీటీ ప్రాజెక్టు కింద చేపట్టిన 32 ప్రాజెక్టులకు త్వరలోనే ప్రారంభిస్తామని ఆర్వీ కర్ణన్ ప్రకటించారు.

# పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ ఏర్పాటు అయింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలో ఉంచిన పురాతన వస్తువుల విభజన కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వస్తువుల పంపకం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్‌పర్సన్‌గా రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి నియామకం జరిగింది. కన్వీనర్‌గా పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది. కమిటీలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చరిత్ర విభాగ విశ్రాంత హెచ్ వోడీ ప్రొఫెసర్ వకులా భరణం రామకృష్ణతో పాటు పురావస్తు శాఖ, మ్యూజియంలో ఉన్నత హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు అధికారులు ఉన్నారు. పురాతన వస్తువుల విభజన కోసం తెలంగాణ రాష్ట్ర కమిటీలతో కొత్తగా ఏర్పాటైన కమిటీ సమావేశం కానుంది. రాష్ట్రానికి చెందిన పురాతన వస్తువులను గుర్తించి, ఎంపిక, పర్యవేక్షణ, పంపిణీకి ఈ కమిటీ చర్యలు తీసుకోనుంది. పురాతన వస్తువులను రాష్ట్రానికి బదిలీ చేయడం సహా మ్యూజియంలో భద్ర పరిచే చర్యలు తీసుకోనుంది. ఇందుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని పురావస్తు , మ్యూజియంల కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.



# జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి



- ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కేటీఆర్ ఆవేదన

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్యహంకారానికి పరాకాష్ట అని ఆయన సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. త్రిపురకు చెందిన ఎంజెల్ చక్మ, అతని సోదరుడు మైఖేల్ డెహ్రాడూన్‌లో ఉన్న సమయంలో, కొందరు దుండగులు వారి రూపంపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమానించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన ఆఖరి నిరసన. ఈ దాడి అనంతరం ఎంజెల్ తీవ్ర గాయాలతో దాదాపు 16 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆసుపత్రిలో కన్నుమూశాడు. అయితే ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వైవిధ్యంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఇలాంటి ఎంపిక చేసిన విద్వేషాలను భరించలేదని, ఇటువంటి విష సంస్కృతి దేశ మనుగడకే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాత్యహంకారం ఏ రూపంలో ఉన్నా దానిపై కఠిన విధానాలు పాటించాలని, బాధితుడికి న్యాయం జరగడం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, జాత్యహంకార వ్యాఖ్యలు, హింసకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం స్పష్టమైన, కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇలాంటి ఘటనలు విడిగా జరిగేవి కావని, సమాజంలో ద్వేషం సాధారణీకరించబడుతుంద నడానికి ఇది ఒక హెచ్చరిక అని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక బీఎస్ఎఫ్ జవాను కుమారుడైన ఎంజెల్ చక్మ ఇలా జాత్యహంకారానికి బలికావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌తో పాటు పలువురు జాతీయ నేతలు ఈ ఘటనను ఖండించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

## కాంగ్రెస్ విధానాలతో నేతన్నలకు అన్యాయం

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**సిరిసిల్ల:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో నేత కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అపారెల్ పార్క్‌లో తమ హయాంలో వచ్చిన రెండు పరిశ్రమలు మినహా ఇప్పటివరకు కొత్తగా ఒక్కటీ రాలేదని చెప్పారు. 25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తాము పార్క్ ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు. సంక్రాంతి లోపు వర్కర్ టూ ఓనర్ పథకం లబ్దిదారులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే 10 వేల మందితో నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, రూ.400 కోట్లతో అపారెల్ పార్క్ ఏర్పాటు చేసిది తామేనని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని కేటీఆర్ విమర్శించారు.

# కాంగ్రెస్ ముక్త్ భారత్ కోసం కృషి

- మా తదుపరి లక్ష్యం తెలంగాణయే
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, డిసెంబర్ 31:** బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని.. త్వరలో కేంద్రీకృతం చేయబోతోందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.




# ఆగని యూరియా కష్టాలు

**చల్లటి చలిలో క్యూలైన్లు**

**వరంగల్, డిసెంబర్ 31:** యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శించింది. యూరియా నిల్వలను బస్తాల లెక్కలో 47,68,000 బస్తాలు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అంటే అంతా కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అవుతుంది. ఈ లెక్కన రాష్ట్రంలో 12,700 గ్రామాలకు గానూ ఒక్కో గ్రామానికి అందుబాటులో ఉన్నది 376 యూరియా బస్తాలు మాత్రమే. ఇంతలా యూరియా కొరత ఉండటం కారణంగా రైతులు చలికి వణుకుతూ రైతు వేదికలు, సహకర సంఘాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చింది.



# కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

**డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు**

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రేడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హై÷ పబ్‌ల్క్ ÷వ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.



# సంక్రాంతికి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు

**సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి**

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్, డిసెంబర్ 31:** సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ఉవిజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఆయన తెలిపారు. డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, పండుగకు ముందు మూడు రోజులు, తర్వాత మూడు రోజులు అన్ని శాఖలు అలెర్ట్‌గా ఉండాలని, ఈ సమయంలో హెవీ వెహికల్స్ రహదారులపై అనుమతించవద్దని సూచించారు. హైదరాబాద్ఉవిజయవాడ మార్గంలో ఎల్బీనగర్, హయత్‌నగర్, వనస్థలిపురం, రామోజీ ఫిల్మ్ సిటీ పరిసరాల్లో ట్రాఫిక్ ఆగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగకుండా సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకుంటామని, ఈ మేరకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాసినట్లు తెలిపారు. అవసరమైతే స్వయంగా వెళ్లి కలుస్తానన్నారు. 108 అంబులెన్సులు, మెడికల్ టీంలు, రెవెన్యూ, పోలీసు, ఆర్ అండ్ బి, ఎన్‌హెచ్‌ఏఐ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సంక్రాంతికి ట్రాఫిక్ ఫ్రీ రోడ్లే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**మానకొండూరులో కవిత నిరసన ప్రదర్శన**



**కరీంనగర్, డిసెంబర్ 31:** తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు, పింఛను, 250 గజాల స్థలం ఇస్తామని హామీలు ఇచ్చి నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలో ఆమె నిరసన ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులకు నివాస స్థలాలు ఇచ్చేవరకు తమ పోరాటం ఆగదని కవిత తెలిపారు. పార్టీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కవిత మరింత దూకుడు పెంచారు. ప్రజల్లో తిరగాలని, వారి సమస్యలు తెలుసుకోవాలని నిర్ణయించారు. అందుకే 'జనం బాట' పేరుతో పర్యటన ప్రారంభించి పలు జిల్లాలో పర్యటిస్తున్నారు. అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామాలు, పట్టణాలు అని తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ రైతులు, మహిళలు, యువతతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు కవితపై బీఆర్ఎస్ పార్టీ నేతల విమర్శలు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. అంతేకాకుండా కవిత కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై కవిత స్పష్టమైన ప్రకటన చేయలేదు. మొత్తానికి 2025 సంవత్సరంలో బీఆర్ఎస్‌కు కవిత పెద్ద షాక్ ఇచ్చిందనే చెప్పుకోవచ్చు.

# తెలంగాణ పర్యాటక రంగానికి మహర్దశ



**హైదరాబాద్, డిసెంబర్ 31 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ పర్యాటక రంగం అంతర్జాతీయ స్థాయిలో వేగంగా ముందుకెళ్తోందని పర్యాటక శాఖ వెల్లడించింది. 2025లో టూరిజం కాంక్లేవ్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా మొత్తం ₹22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదిరి, సుమారు 90 వేల ఉద్యోగాల సృష్టికి బాటలు వేసినట్లు తెలిపింది. తెలంగాణ టూరిజం పాలసీ 2025ఉ2030 అమలుతో ఎకో, మెడికల్, హెరిటేజ్, స్పిరిచువల్, వెడ్డింగ్, స్పోర్ట్స్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధి జరుగుతోందని పేర్కొంది. 123 మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో ఇప్పటికే 78 పూర్తయ్యాయని, కేంద్ర పథకాల కింద రూ.275 కోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడించింది. ప్రపంచ సుందరి పోటీల నిర్వహణతో హైదరాబాద్‌కు గ్లోబల్ గుర్తింపు లభించగా, బతుకమ్మ వేడుకల ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించామని తెలిపింది. పర్యాటకుల భద్రత కోసం ప్రారంభించిన టూరిస్ట్ పోలీస్ వ్యవస్థ మంచి ఫలితాలు ఇస్తోందని పేర్కొంది. 2026లో హెలీ టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్లు, మెడికల్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి, అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్, హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్, డ్రోన్ షోలతో తెలంగాణను ప్రపంచ పర్యాటక పటంలో అగ్రస్థానంలో నిలపడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పర్యాటక శాఖ స్పష్టం చేసింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI


కరీంనగర్ | గురువారం 1 జనవరి 2026



## సంపాదకీయం

# ఆందోళనకరంగా డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు!

మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్ట్‌లు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా.. మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది. సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఎపిలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెళి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్టు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడిక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.



# హిందూ జంటలు కనీసం ఇద్దరిని కనాలి

## అస్సాం సీఎం హిమాంత బిశ్వశర్మ పిలుపు



**గౌహతి, డిసెంబర్ 31:** జనాభా పెరుగుదలకు యువత ఆలోచన చేయాలని అస్సాం ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత హిమాంత బిశ్వశర్మ సంతానం మ-రోసారి కామెంట్స్ చేశారు. అస్సాంలోని హిందూ జంటలు ఒక్క సంతానంతో ఆపవద్దని, కనీసం ఇద్దరినైనా కనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హిందువుల జననాల రేటు ఆందోళనకర రీతిలో తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీ డామినేట్ ఏరియాలతో పోల్చి చూస్తే ఇతర ప్రాంతాల్లో జననాల రేటు తక్కువగా ఉన్నదని అన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన.. మైనారిటీ డామినేటెడ్ ఏరియాల్లో జననాల నిష్పత్తి ఎక్కువగా ఉన్నదని అస్సాం సీఎం చెప్పారు. అదే సమయంలో హిందువుల్లో జననాల రేటు వేగంగా తగ్గిపోతోందని అన్నారు. అందుకే పిల్లలను కనడం ఒక్కరితో ఆపవద్దని హిందూ జంటలను కోరారు. కనీసం ఇద్దరినీ కనాలని, వీలైతే ముగ్గురిని కన్నా మంచిదేనని ఆయన వ్యాఖ్యానించారు. అదే సమయంలో మైనారిటీలు ఏడు, ఎనిమిది మంది పిల్లలను కనడం ఆపేయాలని సూచించారు.




# కాశ్మీర్ కనువిందు

**శ్రీనగర్, డిసెంబర్ 31:** జమ్ముకశ్మీర్‌లోని కశ్మీర్ లోయలో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెద జల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు దృశ్యాలను సోషల్ మీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.

# 2025 సంవత్సరానికి శుభం కార్డు

## లాభాల్లో ముగిసిన సూచీలు

**ముంబై, డిసెంబర్ 31 :** నాలుగు సెషన్లుగా నష్టాలతోనే పయనం సాగించిన దేశీయ సూచీలు బుధవారం మాత్రం లాభాల జోరు అందుకుని 2025 సంవత్సరానికి శుభం పలికాయి. ముఖ్యంగా స్టీల్ స్టాక్స్ భారీ లాభాలను అందుకోవడం సూచీలకు కలిసొచ్చింది. అలాగే క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మార్కెట్లను ముందుకు నడిపాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో రోజును ముగించాయి గత సెషన్ ముగింపు (84, 675)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం 100 పాయిట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజుంతా అదే జోష్‌ను కొనసాగించింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా లాభపడి 85, 437 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 545 పాయింట్ల లాభంతో 85, 220 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 190 పాయింట్ల లాభంతో 26, 129 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో హిందుస్థాన్ పెట్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, సెయిల్, బీపీసీఎల్, ఎల్ అండ్ టీ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. వోడాఫోన్ ఐడియా, హిందుస్థాన్ జింక్, పీబీ ఫిన్‌టెక్, టీసీఎస్, కెఫిన్ టెక్నాలజీస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 410 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 570 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.



# సిందూర్‌తో దెబ్బతీసినా వెనక్కి తగ్గం: లష్కరే నేత



**లాహోర్, డిసెంబర్ 31:** పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, పాక్ సైన్యంపై విరుచుకుపడింది. పీఓకే, పాకిస్తాన్‌లోని ఇతర భాగాల్లోని లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాద స్థావరాలు, వాటి ప్రధాన కార్యాలయాలపై వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో వందలాది మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే, భారత్ తమ ఉగ్రవాద మౌలిక సదు-పాయాలను నాశనం చేసిందని లష్కరేతోయిబా(ఎల్ఈటీ) అగ్రనాయకుడు అంగీకరిం చాడు. అయినప్పటికీ, భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని బెదిరింపులకు పాల్పడ్డాడు. లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్ సహాయకుడు, ఆ సంస్థ డిప్యూటీ చీఫ్, పహల్గామ్ దాడి సూత్రధారి అయిన సైఫుల్లా కసూరి భారత దాడులను ఒప్పుకున్నారు. పాక్‌లో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో కసూరీ ఈ వ్యాఖ్యలు చేశాడు. విద్వేషపూరిత ప్రసంగంలో.. 'మేము మా కాశ్మీర్ మిషన్ నుంచి ఎప్పటికీ వెనక్కి తగ్గము' అంటూ వ్యాఖ్యలు చేశారు. కాశ్మీర్, అమృత్సర్, హోషియార్‌పూర్, గురుదాస్‌పూర్, జునాగఢ్, మునావదర్‌లోని కొన్ని ప్రాంతాలు, హైదరాబాద్ దక్కన్, బెంగాల్ వంటి పాకిస్తాన్ ప్రాంతాలను తీసుకున్నారని అన్నాడు.





# లడ్డూప్రసాదాల విక్రయంలో రికార్డు

**తిరుమల, డిసెంబర్ 31:** తిరుమలలో ఈ ఏడాది శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు చరిత్రలో నిలిచిపోయే రికార్డును సృష్టించాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2025వ సంవత్సరంలో మొత్తం 13 కోట్ల 52 లక్షల లడ్డూలు విక్రయించి సరికొత్త మైలురాయిని అందుకున్నట్లు టిటిడి తెలిపింది. గత ఏడాది 12 కోట్ల 15 లక్షలు మాత్రమే ఉండగా, ఈ ఏడాది 13 కోట్లు దాటింది. గతేడాది కంటే ఈ ఏడాది సుమారు కోటి 37 లక్షల లడ్డూల విక్రయాలు అదనంగా విక్రయించడం జరిగినట్లు టిటిడి తెలిపింది. కాగా డిసెంబర్ 28వ 2025న ఒక్కరోజే అత్యధికంగా 5 లక్షల 12 వేల లడ్డూలు విక్రయించినట్టు టిటిడి వెల్లడించింది. ఇది ఇప్పటివరకు నమోదైన అత్యధిక సింగిల్ డే లడ్డూ విక్రయాలుగా నిలిచింది.

# అసలు దుర్యోధన, దుశ్శాసన మమతాయే

## మండిపడ్డ బీజేపీ నేత సంబిత్ పాత్ర

**కోల్‌కతా, డిసెంబర్ 31 :** కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. దేశ హోం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివర్ణించింది. ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రిని టీఎంసీ అధినేత్రి బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం మీ అదృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీరు బెదిరించినది అమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను తృణమూల్‌కు అప్పగించి ఓటమిపాలైనా ఈసారి మాత్రం బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హోం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని, ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు. బంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారం తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు. సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస, అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'బెంగాల్‌కు ఒక దుశ్శాసనుడు వచ్చారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ దుశ్శాసన, దుర్యోధనులు కనిపించడం మొదలవుతుంది. సమాచార సేకరణ కోసం దుశ్శాసనుడు వచ్చారు.



పెన్సింగ్ కోసం మమతా బెనర్జీ భూములివ్వలేదని ఇవాళ వాళ్లు చెబుతున్నారు. నేను భూములు ఇవ్వకపోతే ఏమి జరిగి ఉండేది? పేట్రాపోల్‌లో భూములు ఇచ్చింది ఎవరు? ఆండాల్‌లో భూములు ఎవరిచ్చారు?' అని మమతాబెనర్జీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారని బీజేపీని తప్పుపట్టారు.



# 'దండుకునే'పాళ్యం!

## అనూహ్య మలుపులు తిరిగిన 'హనీ ట్రాప్' ఉదంతం

### మెట్‌పల్లిలో ప్రకంపనలు సృష్టించిన 'నేటి సాక్షి' కథనం

- నిందితులందరినీ తమదైన శైలిలో విచారించిన పోలీసులు
- పట్టుబడ్డ వారూ-పట్టించిన వారూ అందరూ 'పత్తిత్తులే'నంట'!
- పూచీకత్తుపై బయటకొచ్చిన వారిలో 'ముగ్గురు నిందితులు' ఎస్కేప్?
- సీరియస్సైన ఎస్పీ? రంగంలోకి దిగిన డిఎస్పీ?
- సిన్సియర్‌గా తాటతీస్తూ.. కూపీలాగుతున్న సిఐ!
- విచారణలో ఆసక్తికర విషయాలు వెల్లడి?
- కేసు బలోపేతానికి రాష్ట్ర ముఖ్య సలహాదారు నుంచి ఒత్తిడి?
- మెట్‌పల్లిలో అసలు ఏం జరుగుతోందని సర్వత్రా చర్చ!



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)**

సెక్సీ మాటలతో 'కవ్వించి'.. సెల్ కెమెరాలో 'బంధించి'.. అన్న శీర్షికన 'నేటి సాక్షి'లో ప్రచురితమైన కథనం ప్రకంపనలు సృష్టించింది.! ఈ 'హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్ల' ముఠాను మెట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న వైనం ఒక్క 'నేటి సాక్షి' దినపత్రికలో మాత్రమే ప్రచురితం కావడంతో ఈ కథనాన్ని చదవడానికి ప్రజలు అధిక సంఖ్యలో ఆసక్తి చూపారు. కాగా..ఇక అసలు విషయానికి వస్తే ఈ 'హనీ ట్రాప్' ఉదంతం మంగళవారం అనూహ్య మలుపులు తిరిగింది. పూచీకత్తు మీద సోమవారం రాత్రి నిందితులు బయటకొచ్చి మంగళవారం అందరూ పోలీసు స్టేషన్‌కు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉండగా అందులో ఎ-1.. ఎ-2..లు మాత్రమే విచారణకు హాజరు హాజరయ్యారు. మిగిలిన ఎ-3.., ఎ-4.. ఎ-5.. ఎ-6లు ఎస్కేప్ అయ్యారు. ఈ విషయం జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ చెవిన పడడంతో ఆయన సీరియస్సై స్థానిక పోలీసులను తీవ్రంగా మందలించడంతో 'హనీ ట్రాప్' ఉదంతం మరింత సీరియస్ మ్యాటరైంది. వెంటనే స్థానిక డిఎస్పీ రాములు రంగంలోకి దిగి స్వయంగా ఎ-1.. ఎ-2ను తమదైన శైలిలో విచారించారు. ఈ కేసు చాలామంది 'నీలి-జీవితాలు' బ్లాక్ మెయిలర్ల సెల్‌ఫోన్‌లో 'బంధించి' ఉంచడంతో సిఐ అనిల్ కుమార్ ఆచితూచి విచారిస్తూ పకడ్బందీ విచారణ మొదలెట్టారు.

### వీళ్లంతా.. 'పత్తిత్తులే'నంట.!

కలకలం స ృష్టించిన ఈ 'హనీ ట్రాప్' కేసులో నిందితులుగా పట్టుబడ్డ ఆరుగురు.. వీరిని పట్టించిన ఒకరు..వీళ్లందరి గత చరిత్ర ఏంటని పరిశీలించిన పోలీసులకు అందరికి అందరూ 'పత్తిత్తులే'నని తేలినట్టు సమాచారం. ఇందులో ఫిర్యాదుదారుడిపై వినిపించిన నేరారోపణలే అధికమని తెలియవచ్చింది. అటు తర్వాత ఎ-1 గా పేర్కొనబడ్డ మహిళకు 30-40 మందికి పైగా 'నీలి-సం-బంధాలు' కలిగివున్నట్టు పోలీసులు గుర్తించారు.ఆ తర్వాత మేజర్ పార్ట్ నిందితుడు కోరుట్ల రాజు పోలీసు రికార్డుల్లో 'రౌడీ షీటర్'గా గుర్తింపబడ్డాడు. ఇతనిపై ఊహకందని 'నేర చరిత్ర'ను కలిగివున్నట్టు పోలీసులు తెలుసుకుని ఆశ్చర్యపోయినట్టు వినికిడి. అతని ఒరిజనల్ క్యారెక్టర్'ను తెలుసుకున్న పోలీసులకు సొసైటీలో ఇలాంటి క్యారెక్టర్ కూడా ఒకటి ఉంటుందాని ఆగ్రహంతో 'ప్రత్యేక' ట్రీట్మెంట్ ఇస్తూ ఎందరి జీవితాలకు 'నీలి-రంగు' వేసాడో తెలుసుకునే పనిలో పడ్డారు.ఇక తర్వాత వరుసలో వీరికి మరో నలుగురు నిందితులు..తమ సంపూర[illegible] సహకారాలను అందించినట్టు విచారణలో వెల్లడైంది. వీరు వారికి ఏయే సందరాల్లో హెల్ప్ అందించారో తెలుసుకుందామనుకుంటే వారు అనూహ్యంగా తప్పించుకుని పరారవడంతో పోలీసులకు ఆగ్రహం తెప్పించింది.వారికోసం పోలీసు బ ృందాలు గాలింపు చర్యలు చేపట్టారు.




### ఆమె ఎందరికో 'ఇష్ట సఖి'గా చెలామణి?

'హనీ ట్రాప్' కథానాయికగా పట్టుబడ్డ 'బల్మూరి స్వప్న' భర్త నుంచి విడాకులు కోరుకుని 'చెర్ల కొండాపూర్' నుంచి అమ్మక్కపేట కాలనీలో తన ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తోంది. తన కుటుంబాన్ని పోషించుకునేందుకు తన 'అందాన్ని' పెట్టుబడి పెట్టుకుని 'ఆశపడి' వచ్చే 'శృంగార ప్రియుల' నుంచి 'ఫీజులు' వసూలు చేసుకుంటూ బతుకునీడుస్తోందని తెలిసింది.ఆమెతో ఓ 30-40 మంది 'ఇష్ట సఖులు' అత్యంత సన్నిహితంగా మసలుకుంటారని పోలీసులకు దొరికిన 'ఫోన్ డాటా' చెబుతోందని వినికిడి. ఈమెకు ఈ క్రమంలోనే పరిచయమైన 'ఎర్దండి' గ్రామ మాజీ ఉప సర్పంచ్ బట్టు రాజశేఖర్ తన వంతు చేయూతనిచ్చిన నుంచే అనేక మలుపులకు కారణమైందని తెలుస్తోంది. కుటుంబ బాధ్యతలు.. అవసరాల కోసం..స్వప్న మెట్ పల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ ఏరియాలో 'ప్రైవేటు కార్యకలాపాల'ను నిర్వహించుకునేందుకు షెల్టర్ ఏర్పాటు చేసుకుంది. ఈ 'ఖరీదైన షెల్టర్' నిర్వహణ ఖర్చులు సదరు 'గులాబీ' హీరో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ సన్నిహితుడు శేఖర్ భుజానెత్తుకున్నట్టు వినికిడి.

### ఆ 'రౌడీ షీటర్ రాజు'తో స్నేహం.. ఎంత ప్రమాదకరమో.?

స్వప్న..ఈ 'హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్ల' ముఠాలో చేరక ముందు తన మానాన తాను పట్టణంలోని కొన్ని బట్టల షాపులో 'సేల్స్ ఉమెన్'గా ..హాపీగా 'స్కిన్ బిజినెస్' చేసుకునేదని ప్రచారం.అదలా ఉంచితే కొన్ని 'సెటిల్మెంట్ల'లో 'మందు-విందు-పొందు' పథకంలో భాగంగా ఈమెను ఆ 'గులాబీ' హీరో ఇందులోకి ఇన్వాల్వ్ చేసినట్టు వెలుగులోకి వచ్చింది.ఇక ఈ ముఠాకు టీం లీడర్'గా వ్యవహరించబడుతోన్న రౌడీషీటర్ కోరుట్ల రాజు అత్యంత కీలకం..అతని స్నేహం చాలా ప్రమాదకరం అని పట్టణ ప్రజలు.. అతని పరిచయస్తులు.. దోస్తుగాళ్లు భయంతో చెవులు కొరుక్కుంటున్నారు. ఎందుకంటే అతని కంట్లో పడ్డ ఏ మహిళనూ 'వదలడు' అని బయట టాకు.! అతనికి ఇది ప్రధాన 'వీక్నెస్'గా సన్నిహితంగా మెలిగే వారి అభిప్రాయం. ఏ దోస్త్ ఇంటివస్తే ఆ ఇంటి ఇల్లాలు ఇతగాడి ఖాతాలో బలికావాల్సిందేనంట.! ఏంట్రా ఇది అని ఘర్షణ పడకుండా అంతకుముందే ఆమె భర్తను మరో 'లేడి'ని ఎరగా వేసి..ఆ వీడియోను రహస్యంగా చిత్రీకరించి దగ్గర పెట్టుకొని భయపెడుతూ రెగ్యులర్ గా తన వ్యక్తిగత కోరి కలను తీర్చుకుంటూ ఉంటాడని అందరికీ తెలుసంట.ఈ క్రమంలో అతని ఖాతాలో చాలా మంది 'డబ్బున్న-ఆంటీలు' బలైనట్టు సమాచారం. తనకు లొంగిన వారినే ఇలా వాడుకుంటాడని.. వారితో కలిసివున్న నగ్న వీడియోలను చూపి డబ్బులు గుంజుతాడని టాక్.! అదే క్రమంలో..వీరిని తాను అనుభవించడమే గాక ఇతర 'ఖరీదైన చేపలకు' ఎరగా వేసి లక్షలు దండుకుంటాడని పోలీసుల విచారణలో వెల్లడైంది.ఈ దశలోనే అతనికి 'రాజకీయ పలుకుబడి'-'డబ్బులు' అవసరమై ఎంపీ అరవింద్ కు సన్నిహితంగా ఉంటూ తాను ఎడి-టీం లీడర్‌గా చెలామణి అవుతుంటాడని ఆ పార్టీ నే తలు చెపుతుంటారు. అంతకు ముందు ఒక ప్రముఖ నేత వద్ద కూడా అత్యంత సన్నిహితుడుగా ఉన్నాడని అక్కడ చేసిన కొన్ని 'ఇబ్బందికర' పనులు అతనికి తలదించుకునేవిగా ఉండడంతో ఇతన్ని బయటకు సాగనంపినట్టు ముచ్చట్లు పెట్టుకుంటున్నారు. ఆ నేత కుటుంబానికి చెందినవి కొన్ని 'రహస్య-వీడియోలు' తన వద్ద ఉండడం వల్లనే.. అదే తిక్కలో చాలా మంది 'విఐపి'లను ఇరికించి..'ఈజీ మనీ' సంపాదిద్దామన్న ఆలోచనకు బీజం పడిందని.. అప్పుడే ఈ 'హనీ ట్రాప్' పథకం వేసుకున్నట్టు ఇంటరాగేషన్ ఇన్ఫర్మేషన్.!

### వీరికి జతగా..తోడైన మరి కొందరు

'ఈజీ మనీ' సంపాదిద్దామన్న ఆలోచనకు 'ఈ-హనీ ట్రాప్' ముఠాను తయారు చేశారంటున్నారు.ఎవరి స్కెచ్చులు వారికి ఉన్నప్పటికీ.. టీం-వర్క్ చేసుకుందామని 'గులాబీ' హీరో శేఖర్ ..యూట్యూబ్ ఛానెల్ రిపోర్టర్ పులి అరుణ్..మూలరాంపూర్-వాసి సుంకేటి వినోద్..మాగాణి దేవా నర్సయ్య దాదాపు 75 కేసుల్లో చిల్లర దొంగ.. జతయ్యారు.వీరు మొట్టమొదటగా వేంపేట రోడ్డులో ఉన్న 'విశాల్ మార్ట్' వెనుక ఓ పంతులుపై తమ 'వలపు వల' విసిరి రూ.13 లక్షలు నొక్కేసినట్టు వెలుగులోకి వచ్చింది. ఎవరైనా ఏదైనా పంతులు దగ్గరికి వెళ్లి ముహూర్తం పెట్టించుకుంటారు..కానీ ఈ 'దండుకునే' పాళ్యం ముఠా ఏకంగా తమ దందాను పంతులు నుంచే మొదలెట్టడం విశేషం.ఆ తర్వాత ఓ ప్రముఖ బట్టల వ్యాపారి..ఓ చికెన్ షాపు యజమాని..మరో ఫంక్షన్ హాల్ ఓనర్..ఓ పార్టీకి చెందిన జిల్లా శాఖ అధ్యక్షులు 'స్వప్న'లోకంలో విహరించి లక్షల రూపాయలు కట్నంగా చదివించుకున్నట్టు వెలుగులోకి వచ్చింది.ఈ చివరి విషయంపై..ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కోసం హైదరాబాద్ నుంచి ఒక టీం కూడా వచ్చి బుధవారం మెట్ పల్లి పట్టణంలో విచారణ జరిపి నిజమేనంటన్న నివేదిక కూడా ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది.



### ఫిర్యాదుదారుడూ- 'పత్తిత్తే'నంట'!


మరోవైపు ఈ టోటల్ ఉదంతంలో.. తనను 'హనీ ట్రాప్'లో ఇరికించి రూ.10 లక్షలు ఇవ్వమని 'బ్లాక్ మెయిల్' చేసారని పోలీసులను ఆశ్రయించిన ఫిర్యాదుదారుడూ 'పత్తిత్తే'నన్న ప్రచారం జరుగుతోంది మెట్‌పల్లిలో.! ఇదేలానంటే..ఈ ఫిర్యాదుదారుడు ఆదివారం పోలీసులకు కంప్లైంట్ చేయడంతోపాటు.. అధికారపార్టీకి చెందిన ఓ ముఖ్యనాయకుడిని శరణుజొచ్చినట్టు ప్రచారంలోకి వచ్చింది.అతని పవర్ మొదలు కాకముందే.. బండలింగాపూర్ నుంచి కొందరు అనూహ్యంగా తెరపైకి వచ్చారు.'అన్నా'.! అతను బాధితుడు కాదు..మీరు అతనికి ఎట్టి పరిస్థితుల్లోనూ సాయం చేయొద్దు.. నిజానికి అతని వల్ల చాలా కుటుంబాలు సత్తెనాస్ అయ్యాయని అసలు విషయాలు ఏకరువు పెట్టారంట.ఒకామె భర్త ఆత్మహత్య చేసుకున్నాడని.. ఓ 18 మంది ఆడవారిని.. అందులో కొందరు మైనారిటీ కూడా తీరని టీనేజ్ పిల్లల జీవితాలతో ఆడుకున్నడని పేర్కొంటూ ముఖ్యనేత చెవులుకొరికినట్టు తెలిసింది. దీంతో అతను ఊరు వదిలి 'రియల్ దందా'లో కోట్లు కూడబెట్టి..తను జల్సా- అలవాట్లను ఖరీదుగా మార్చుకొని మరింత సుఖపురుషుడైనట్టు ముచ్చటించుకుంటు న్నారు.ఈ క్రమంలోనే అతను కళానగర్ ప్రాంతంలో మరో 7-8 మంది ఆడవారిని తన ఖాతాలో వేసుకున్నట్టు ప్రచారంలకి వచ్చింది.ఆ ప్రాంతంలో ఇబ్బందులు షురుకావడంతో అక్కడి నుంచి బిచాణ ఎత్తేసి 'గోల్ హన్మాన్' ప్రాంతంలోకి తన నివాసాన్ని మార్చుకున్నట్లు ముచ్చటించుకుంటున్నారు.ఈ నేపథ్యంలోనే అతను గత ఆదివారం జరిగిన 'హనీ ట్రాప్'లో ఇరుక్కున్నట్టు వెలుగులోకి వచ్చింది.

### ఎన్నో కథలు.. అనూహ్య మలుపులే.!

ఆదివారం రాత్రి వరకు ఏం జరిగిందో ఎవరికీ సరిగా తెలీకున్నా.. సోమవారం కొంత వరకు క్లారిటీ వచ్చింది.! ఈ ముచ్చట 'నేటి సాక్షి' వచ్చిన కథనం సంచలనం స ృష్టించగా.. మంగళవారం ఈ 'హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్ల' ముఠా కథనం చదివిన తరువాత చాలా కథనాలు వినిపించాయి.ఆ కథలన్నీ రాయాలంటే..వారం రోజులు కూడా సరిపోనంత 'స్టఫ్' లభించింది.! ఇక ఈ ఉదంతం అనూహ్య మలుపులు తిరుగుతోంది. తొలుత 'స్వప్న' తాను ఓ 'పావు'ను మాత్రమే నని ఇందులో తన పాత్ర ఏం లేదని..రాజ్ కుమార్ చెప్పినట్టు చేశానని పేర్కొంటూ..తాను 'మహిళా కమీషన్'ను ఆశ్రయించనున్నట్టు ఓ కథనం వినిపించింది.! ఇక మరో గంట తర్వాత ఓ ప్రముఖుడు తాను చాలా నష్టపోయానని.. కొన్ని ఘటనలు జీరి[illegible]ంచుకోలేకపోతున్నానని.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు రాష్ట్ర ముఖ్య సలహాదారు వేం నరెందర్ రెడ్డి దగ్గర కూచుని చక్రం తిప్పుతున్నట్టు ప్రచారం జరిగింది.ఇంకోవైపు బిజెపి రాష్ట్ర నాయకత్వం రంగంలోకి దిగి ఎంపీ అరవింద్ శిష్యుడని.. 'ఎడి-టీం-లీడర్' గా వ్యవహరిస్తూ.. ఇలాంటి పనులు చేయడమేంటీ.? ఇవి వచ్చే మున్సిపల్ ఎన్నికలపై చెడు ప్రభావం చూపుతాయని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ప్రచారంలోకి వచ్చింది.ఐతే.!ఎవరెన్ని కథనాలు వెలుగులోకి తెచ్చినా.? ఇంకెందరో వారివారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం 'రాజకీయ ఒత్తిడులు' చేయించినా.! 'చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని' సిఐ ఖరాఖండిగా చెప్పేసి ఓ 'ప్లాన్'డ్ గా ఈ 'హనీ ట్రాప్' కథను ముగించే పనిలో తలమునకలై ఉన్నారు.! కాగా..రాజు వద్ద లభించిన 'వన్-ప్లస్' ఫోన్ లో రికార్డు చేయబడి ఉన్న 'నీలి-చిత్రాల్లో' ఏయే ప్రముఖులు 'బంధించబడి' ఉన్నారోనని మెట్ పల్లిలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.!

### మరో 'నీలి కథ' వెలుగులోకి.!

ఈ 'హనీ ట్రాప్' స్టోరీ కలవరం సద్దుమణుగక ముందే.. మెట్ పల్లి పట్టణంలోని ఓ 'ముగ్గురు ప్రముఖవ్యాపారుల-శ ృంగార యాత్ర' అనూహ్యంగా తెరపైకి వచ్చి తాజా చర్చానీయాంశంగా మారింది.! పట్టణానికి చెందిన ఓ 'బంగారు వ్యాపారి'-మరో 'కలప వ్యాపారి' వీరికి నిర్మాతగా వ్యవహరించే మరో కీలక వ్యాపారి .. ముగ్గురు 'లాంగ్ డ్రైవింగ్-రొమాంటిక్ టూర్' వేసినట్టు వినిపించింది. ఇందులో ఒక వ్యాపారి 'శ ృంగార కేళీ'ని ఇంకో వ్యాపారి 'రహస్యంగా చిత్రీకరించినట్లు తెలిసింది.ఆ టూర్ ముగిసినంక ఆ 'బ్లూ-వీడియో'ను తన తోటి వ్యాపారికి చూపించి లక్షల రూపాయల డబ్బులు దండుకుంటూనే ఉన్నట్టు తాజాగా చెవులుకొరుక్కుంటున్నారు.ఇలా చాలామంది 'పెద్దమనుషులు' తమ చీకటి కోరికలను ఏదో చాటుకు తీర్చుకునే క్రమంలో.. వీటిని 'వీడియోలు' తీసి 'బ్లాక్ మెయిల్' చేస్తూ లక్షలు దోచుకుంటున్న ఉదంతాలే నిత్యం ఏదో చోట వినిపిస్తుండడం ఎంతైనా విచారకరం.!!



నేటి సాక్షి
కరీంనగర్ | గురువారం 1 జనవరి 2026

# వావ్!.. వాట్ ఏ స్కెచ్!?

## కాయిదాల మీదనే 'రైస్ మిల్లులు'?

## జగిత్యాల జిల్లాలో ఓ కొత్త తరహా దోపిడీ



- 'లేని రైస్ మిల్లుల'కు సీఎమ్ఆర్ ధాన్యం కేటాయింపులు?
- ఆ 14 రైస్ మిల్లుల ధాన్యం డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళుతున్నట్లు?
- ఇందులో 'పౌరసరఫరాల శాఖ' అధికారుల పాత్ర ఏంటీ?
- చక్రం తిప్పి 'ముల్లెలు' పంచుకుంటున్నది 'ఖద్దరు చొక్కా'లెన్ని?
- మిల్లుకు ఒక సీజన్ కు 400 లారీల చొప్పున 14 రైస్ మిల్లులకు కేటాయిస్తున్న ధాన్యం లబ్ధిదారులు ఎవరు?
- ఒక సీజన్ కు రూ.13 కోట్ల ధాన్యం మాయం
- ఈ ధాన్యం ఏ 'రైస్ మిల్లు'లో 'బియ్యం'గా మారుతున్నాయి?
- వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్టు పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారా?
- లేని 'రైస్ మిల్లులకు' ఎంత సక్రమ అనుమతులో?
- అందుకనే రెగ్యులర్ గా వడ్ల కేటాయింపులు చేస్తున్నారా?
- 'మిల్లర్లు-అధికారులు' అందరూ కలిసే పంచుకుంటున్నారా?
- ఈ 'స్కాం'లో అసోసియేషన్ పాత్ర ఏమీ లేదా?
- రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1500 మంది మిల్లర్లను డిఫాల్టర్లుగా గుర్తిస్తే.. ఈ మిల్లు యజమానుల్లో ఒక్కరూ డిఫాల్ట్ కాలేదా?
- ఈ 'స్కాం'లో సూత్రధారులు-పాత్రధారులు ఎవరై ఉంటారు?

**'పౌరసరఫరా శాఖ'లో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న 'కాయిదాలమీదనే రైస్ మిల్లులు' ఉండి- భౌతికంగా లేని వాటికి ప్రతీ సీజన్‌లో సీఎమ్ఆర్ కేటాయింపులు జరుగుతున్న దోపిడీపై త్వరలో సమగ్ర వివరణాత్మక 'సంచలన కథనం' ..మీ 'నేటి సాక్షి'లో వేచి చూడండి.!**

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

# రెండు రోజులు మాత్రమే ఛాన్స్.. లేదంటే ఇబ్బందులు తప్పవు..




మన దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు, పాన్ కార్డు చాలా ముఖ్యం. ఈ రెండు కార్డులు లేకుంటే ప్రభుత్వ పథకాలు పొందడంలో గానీ, గుర్తింపు విషయంలో గానీ, ట్రాన్సాక్షన్స్ విషయంలో గానీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే.. ప్రతి భారతీయ పౌరుడు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ తప్పనిసరిగా కలిగి ఉంటాడు. అయితే, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం ప్రతి ఒక్కరూ ఆధార్, పాన్ కార్డులను లింక్ చేయాల్సి ఉంది. ఈ లింకింగ్ ప్రాసెస్ ఉచితంగా చేసుకోవడానికి మరో రెండు రోజులు మాత్రమే అవకాశం ఉంది. ఈ గడువు దాటితే పాన్ కార్డ్, ఆధార్ కార్డు ఉన్నవారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. నిర్ణీత గడువులోగా పాన్-ఆధార్ కార్డ్ లింక్ చేయకపోతే పాన్ కార్డ్ సేవల్లో అంతరాయం ఏర్పడటం గానీ, ఆర్థిక లావాదేవీల నిలుపుదల, ఇతర సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అందుకే వీలైనంత త్వరగా పాన్-ఆధార్ కార్డ్ లింక్ చేసుకోండని ప్రభుత్వ వర్గాలు సూచిస్తున్నాయి.

**గడువు దాటితే ఏమవుతుంది..?**

ఏప్రిల్ 3, 2025న ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం అక్టోబర్ 1, 2024న లేదా ఆ తరువాత పాన్ కార్డులు పొందిన వారు డిసెంబర్ 31, 2025 లోపు తమ పాన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలి. నిర్ణీత తేదీ కంటే ముందుగా పాన్ కార్డ్ తీసుకున్న వారికి లింక్ కోసం గడువును మే 31, 2024 వరకు మాత్రమే ఇచ్చింది ఆదాయపు పన్ను శాఖ. ఒకవేళ నిర్ణీత గడువులోగా ఆధార్-పాన్ కార్డు లింక్ చేయకపోవడం ఆర్థిక పరమైన లావాదేవీలు నిలిపివేయడం, ప్రభుత్వ పథకాలకు సంబంధించి యాక్సెస్ ఉండదు. అలాగే గడువు ముగిసిన తరువాత పాన్-ఆధార్ లింక్ చేయడానికి రూ. 1000 ఛార్జీ చేయబడుతుంది. గడువులోగా లింక్ చేసుకోవడానికయితే ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదు.

**పాన్-ఆధార్ లింక్ చేయకపోతే..**

నిర్ణీత గడువులోగా పాన్ కార్డ్-ఆధార్ కార్డు లింక్ చేయకపోతే.. ఆర్థిక లావాదేవీలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించి సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడం కష్టమవుతుంది. రిఫండ్‌లు నిలిచిపోయే అవకాశం ఉంది. పన్ను చెల్లింపులకు సంబంధించి సమస్యలు ఉత్పన్నమవుతాయి. టీడీఎస్, టీసీఎస్ రేట్లు ఎక్కువగా పడే అవకాశం ఉంటుంది. అలాగే, పన్ను చెల్లింపుదారులు ఫామ్ 26ఏఎస్ కు యాక్సెస్‌ను కోల్పోయే అవకాశం ఉంది. టీడీఎస్, టీసీఎస్ సర్టిఫికెట్ పొందడంలో కష్టంగా ఉంటుంది.

బ్యాంకింగ్ పనులు, ఆర్థిక లావాదేవీలు కూడా ప్రభావితమవుతాయి. పాన్ కార్డ్ సేవలకు అంతరాయం ఏర్పడటం వలన బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు. క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డులను పొందలేరు. రూ. 50,000 కంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేయలేరు. అలాగే రూ. 10,000 కంటే ఎక్కువ బ్యాంకు లావాదేవీలను నిర్వహించలేరు. కేవైసీ చేయడంలోనూ ఇబ్బందులు వస్తాయి. ప్రభుత్వ సేవలు పొందడంలోనూ కష్టతరమవుతుంది. మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీలలో పెట్టుబడులు నిలిపివేసే అవకాశం ఉంది. ఇలా అనేక రకాల సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున నిర్ణీత గడువులోగా అంటే డిసెంబర్ 31వ తేదీలోపు పాన్ కార్డ్-ఆధార్ కార్డ్ తప్పకుండా లింక్ చేయండి.

# రోజూ రూ.10 తో డైలీ సిప్ పెట్టుబడులు పెట్టే అవకాశం

భారత్‌లో పెట్టుబడి సంస్కృతిని పెంచేందుకు ఫోన్‌పే వెల్త్ ప్లాట్‌ఫాం కొత్త అధ్యాయం ప్రారంభించింది. రోజుకు కేవలం రూ. 10 నుంచి మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే 'డైలీ SIP (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) ఫీచర్‌ను పరిచయం చేసింది.

ఈ ఫీచర్ ద్వారా సామాన్యులు కూడా సులభంగా దీర్ఘకాలిక ధన సృష్టికి బాటలు వేసుకోవచ్చు. ఫోన్‌పే యాప్‌లో UPI ఆటోపే ద్వారా ఆటోమాటిక్‌గా రోజువారీ పెట్టుబడులు చేయవచ్చు. ఈక్విటీ, గోల్డ్, మల్టీ-ఆసెట్ వంటి వివిధ ఫండ్లలో రిస్క్ స్థాయి ఆధారంగా ఎంచుకోవచ్చు. ఎప్పుడైనా మొత్తాన్ని పెంచడం, తగ్గించడం, పాజ్ చేయడం లేదా ఆపడం కూడా సాధ్యమే.




భారత మ్యూచువల్ ఫండ్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. అక్టోబర్ 2025లో నెలవారీ SIPలు రూ. 29,000 కోట్లు దాటాయి (AMFI డేటా). గత 5 ఏళ్లలో 30% వార్షిక వృద్ధి చెంది.. ఇప్పుడు 9.45 కోట్ల SIP అకౌంట్లు ఉన్నాయి. రూపీ కాస్ట్ యావరేజింగ్ ద్వారా మార్కెట్ హెచ్చుతగ్గుల నుంచి రక్షణ లభిస్తుందని ఫోన్‌పే వెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రొడక్ట్స్ హెడ్ నీలేష్ డి. నాయక్ తెలిపారు. ఫోన్‌పే వెల్త్ బ్రోకింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (SEBI రిజిస్టర్డ్) ద్వారా స్టాక్స్, మ్యూచువల్ ఫండ్లు, వెల్త్ బాస్కెట్లు అందిస్తోంది.

# రక్షణ రంగంలో అదానీ గ్రూప్ రూ. 1.8 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు

అదానీ గ్రూప్ భారత రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి భారీ పెట్టుబడులు పెట్టనుంది. రక్షణ ఉత్పత్తుల తయారీలో రూ. 1.8 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాలని గ్రూప్ యోచిస్తోందని సమాచారం. మానవరహిత అటానమస్ వ్యవస్థలు (యూఏవీలు), అడ్వాన్స్డ్ గైడెడ్ ఆయుధాలు, సెన్సర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీపై ఈ సంస్థ ప్రధాన దృష్టి సారించనుంది.

అలాగే కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కార్యకలాపాలు, విమాన ఇంజిన్ల నిర్వహణ-మరమ్మతు-ఓవర్‌హాలింగ్ (ఎంఆర్‌ఓ), శిక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై పనిచేయనుంది. అటానమస్ వ్యవస్థల వల్ల యుద్ధాల్లో సైనికుల ప్రాణాపాయాన్ని తగ్గించవచ్చునేది అదానీ గ్రూప్ ఆలోచన.

ఈ ఏడాది గ్రూప్ రూపొందించిన 'ద్రిష్టి-10' యూఏవీలు ఇప్పటికే భారత నౌకాదళంలో చేరాయి. ఇవి నిఘా, పరిశీలన, ప్రత్యర్థి కదలికలను గుర్తించడంలో




ఉపయోగపడుతున్నాయి.


అదానీ తయారు చేసిన ప్రత్యర్థి డ్రోన్లను పసిగట్టే వ్యవస్థలపై రక్షణ బలగాల పరీక్షలు పూర్తయ్యాయి. 2026లో అటానమస్ వ్యవస్థల ఉత్పత్తిని మరింత పెంచనుంది. ఈ పెట్టుబడులతో భారత్ రక్షణ రంగంలో స్వావలంబన (ఆత్మనిర్భర్ భారత్) లక్ష్యానికి దగ్గరవుతుందని భావిస్తున్నారు.

# 2026లో భారత జట్టు చాలా బిజీ షెడ్యూల్

భారత పురుషుల క్రికెట్ జట్టు షెడ్యూల్ 2026లో చాలా బిజీగా ఉండబోతోంది. వచ్చే ఏడాది క్యాలెండర్‌లో ప్రతిష్టాత్మక టోర్నీలు ఆడనున్న టీమ్‌ఇండియాకు కీలకం కానుంది. ఒకవైపు, భారత్ ఆతిథ్యమిచ్చే టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. మరోవైపు, ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి సంపాదించుకోవడం ఇప్పుడు భారత జట్టు ముందున్న అతిపెద్ద సవాల్ మారింది. ముఖ్యంగా సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన పరాజయం భారత టెస్ట్ చరిత్రలోనే ఘోరమైన ఓటమిగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో 2026లో జరిగే టెస్ట్ సిరీస్‌లు భారత జట్టుకు పరీక్షగా మారనున్నాయి. అఫ్గానిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనల్లో టెస్టులు ఆడనుంది. ఈ క్రమంలో భారత్ తిరిగి ప్రపంచ టెస్ట్ క్రికెట్‌లో తన స్థానం నిలబెట్టుకోగలదా? వైట్‌బాల్ క్రికెట్‌లో 2025లో భారత్ ఆధిపత్యం చలాయించింది. చాంపియన్స్ ట్రోఫీ విజయంతో పాటు, టీ20లో నెంబర్ 1 జట్టుగా భారత్ నిలిచింది. నూతన సంవత్సర ఆరంభంలోనే న్యూజిలాండ్‌తో భారత్ వన్డేలు, టీ20 సిరీస్‌లను ఆడనుంది. ఈ పర్యటనలో మొత్తం 3 వన్డేలు, 5 టీ20లు జరుగుతాయి. భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరుగుతుంది. గ్రూప్-ఏలో ఉన్న భారత్ తన లీగ్ మ్యాచ్‌లను కింది తేదీల్లో ఆడనుంది. వచ్చే ఏడాది టీమ్ ఇండియా దాదాపు 5 టెస్టులు, 18 వన్డేలు, 20 పైగా టీ20లు (ఆసియా క్రీడలు, వరల్డ్ కప్‌తో కలిపి) ఆడనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడనున్నారు. వీరిద్దరు టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించినందున వన్డేల్లోనే




ఆడతారు. కాబట్టి 2026లో ఈ ఇద్దరు లెజెండ్స్ 12 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో మైదానంలో అడుగుపెట్టనున్నారు. అయితే 2026లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు రోహిత్ శర్మ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. 2026వ సంవత్సరంలో భారత మహిళల క్రికెట్ జట్టు ఫుల్ బిజీగా ఉండనుంది. భారత మహిళల జట్టు ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ పర్యటనలో అన్ని ఫార్మాట్లలో మ్యాచ్‌లు జరుగుతాయి. టీ20 ప్రపంచకప్ ముగిసిన వెంటనే, భారత్, ఇంగ్లాండ్ మహిళల జట్ల మధ్య లార్డ్స్ మైదానంలో తొలిసారిగా ఒక టెస్ట్ మ్యాచ్ జరగనుంది. జూలై 10న ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరిగే 20వ ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు పాల్గొంటుంది. గత ఎడిషన్‌లో గెలిచిన స్వర పతకాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా టీమ్‌ఇండియా బరిలోకి దిగుతుంది.




## సూర్యకుమార్ ఫ్రెండ్లీగానే మెసేజ్‌లు చేసేవాడు

### స్పష్టం చేసిన బాలీవుడ్ నటి ఖుషీ ముఖర్జీ


టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో తనకు ఎలాంటి సంబంధాలు లేవని, ఫ్రెండ్లీగానే మెసేజ్‌లు చేసేవాడని బాలీవుడ్ నటి ఖుషీ ముఖర్జీ స్పష్టం చేసింది. ఓ ఇంటర్వ్యూలో సూర్య తనకు తరుచూ మెసేజ్‌లు చేసేవాడని ఆమె చెప్పిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ వ్యాఖ్యలను తప్పుడుగా అర్థం చేసుకున్న కొందరు నెటిజన్లు.. సూర్య మామూలోడు కాదంటూ కామెంట్ చేశారు. మరికొందరు మాత్రం పబ్లిసిటీ స్టంట్ అంటూ ఖుషీ ముఖర్జిపై విమర్శలు గుప్పించారు. దాంతో తన వ్యాఖ్యలపై ఖుషి ముఖర్జి వివరణ ఇచ్చుకుంది. 'మా మధ్య ఏమీ లేదు. మేం జస్ట్ స్నేహితులం మాత్రమే. ఆ సమయంలో తాను ఒక మ్యాచ్‌లో ఓటమి పాలయ్యాడు. అతని ఓటమి నన్ను ఎంతో బాధించింది. అప్పుడే మెసేజ్‌లు చేసుకున్నాం. అంతకుమించి మా మధ్య ఏం లేదు. అతను నాకు మంచి స్నేహితుడు మాత్రమే.'అని ఖుషి ముఖర్జి స్పష్టం చేసింది. ఓ ఇంటర్వ్యూలో ఏ క్రికెటర్‌తోనైనా డేటింగ్ చేయాలనుకుంటున్నారా? అని ఒక మీడియా ఈవెంట్‌లో ఖుషీ ముఖర్జీకి ప్రశ్న ఎదురైంది. 'చాలా మంది క్రికెటర్లు నా వెంటపడ్డారు. అందులో సూర్యకుమార్ యాదవ్ కూడా ఒకరు. నేను ఏ క్రికెటర్‌తో డేటింగ్ చేయాలని అనుకోవడం లేదు. అయితే సూర్యకుమార్ యాదవ్ గతంలో నాకు తరచూ మెసేజ్‌లు చేసేవాడు. ఇప్పుడు మేం కాంటాక్ట్‌లో లేము. నన్ను ఎవరితోనూ లింక్ చేసి మాట్లాడటం నాకు నచ్చదు.'అని ఖుషీ ముఖర్జి మాట్లాడిన మాటలు వైరల్ అయ్యాయి. కోల్‌కతాకు చెందిన ఖుషీ ముఖర్జీ దక్షిణాది సినిమాలతో పాటు హిందీ బుల్లితెరపై కూడా సుపరిచితురాలే. 2013లో 'అంజల్ తురై' అనే తమిళ చిత్రంతో కెరీర్ ప్రారంభించారు. తెలుగులో 'దొంగ ప్రేమ', 'హార్ట్ ఎటాక్' వంటి చిత్రాల్లో నటించారు. ఎం టీవీ 'స్ప్లిట్స్‌విల్లా 10', 'లవ్ స్కూల్ 3' వంటి షోల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.'బాల్వీర్ రిటర్న్స్'లో జ్వాలా పరిగా, 'కహత్ హనుమాన్ జై శ్రీరామ్' వంటి పౌరాణిక సీరియల్స్‌లోనూ నటించారు. ఖుషీ ముఖర్జీ తరచుగా తన బోల్డ్ ఫ్యాషన్, వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటారు. అయితే ఈ వ్యాఖ్యలపై సూర్యకుమార్ యాదవ్ వైపు నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు.

## మహమ్మద్ షమీ రీఎంట్రీ ఇచ్చేనా..!



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ రీఎంట్రీ ఇవ్వనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. న్యూజిలాండ్‌తో జనవరి 11 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్‌లో షమీ బరిలోకి దిగుతాడని ప్రచారం జరుగుతోంది. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా ఆడుతున్న మహమ్మద్ షమీ పునరాగమనం కోసం తీవ్రంగా కష్టపడుతున్నాడు. అతని దేశవాళీ ప్రదర్శనతను బీసీసీఐ నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. సీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో చివరిసారిగా భారత్ జట్టు తరఫున ఆడిన షమీ.. మళ్లీ అవకాశం అందుకోలేకపోయాడు. ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం గాయంతో అతను జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఫిట్‌నెస్ సాధించి దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేసినా.. కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలనే యోచనతో సెలెక్టర్లు షమీని పట్టించుకోలేదు. భారత సెలెక్టర్ల తీరుపై షమీ కూడా అసహనం వ్యక్తం చేశాడు. తనకు సెలెక్టర్ల నుంచి ఎలాంటి సమాచారం లేదని చెప్పాడు. రిటైర్మెంట్ అంటూ వచ్చిన వార్తలను కూడా ఖండించాడు. విజయ్ హజారే ట్రోఫీ షమీ అదుతే ప్రదర్శన కనబరుస్తున్నాడు. బెంగాల్ తరఫున మూడు మ్యాచ్‌లు ఆడిన షమీ 6 వికెట్లు పడగొట్టాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌ల్లో 16 వికెట్లు తీసాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే భారత జట్టులో షమీకి చోటు దక్కలేదు. అయితే న్యూజిలాండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్ కోసం సెలెక్టర్లు ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. మరో రెండు రోజుల్లో ఈ జట్టును ప్రకటించనున్నారు. టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో బుమ్రాకు వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వనున్నారు. ఈ క్రమంలోనే షమీని వన్డే టీమ్‌లోకి తీసుకోవాలనే ఆలోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు తెలుస్తోంది. 'మహమ్మద్ షమీ ఎంపిక గురించి చర్చ జరుగుతుంది. అతని నైపుణ్యంపై ఎలాంటి సందేహం లేదు. కానీ అతని ఫిట్‌నెస్ గురించే ఆందోళన. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు అతను ఎంపిక కావచ్చు. అలాగే వన్డే ప్రపంచకప్ 2027లో కూడా అతను ఆడే అవకాశాన్ని కొట్టిపారేయలేం.'అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. వన్డే ప్రపంచకప్ 2023లో షమీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023 ఫైనల్ తర్వాత అతను ఒక్క టెస్ట్ మ్యాచ్ ఆడలేదు. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో సెలెక్టర్లు పట్టించుకోలేదు. టీ20ల్లో ఈ ఏడాది ఫిబ్రవరి ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో చివరిసారిగా బరిలోకి దిగాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తరహాలో వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగి వరల్డ్ కప్ ఆడాలని షమీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## క్రిస్ లిన్ సిక్సర్ల కింగ్ విధ్వంసం..



ఆస్ట్రేలియా విధ్వంసక బ్యాటర్ క్రిస్ లిన్ బిగ్ బాష్ లీగ్‌లో తన ప్రతాపాన్ని మరోసారి చూపించాడు. 2025 సంవత్సరం ముగింపు వేళ ఆస్ట్రేలియా గడ్డపై సిక్సర్ల సునామీ స ృష్టించి అభిమానులకు అదిరిపోయే విందును అందించాడు. బ్రిస్బేన్ హీట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ తరఫున బరిలోకి దిగిన లిన్.. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ తన జట్టుకు భారీ విజయాన్ని అందించాడు. కేవలం మ్యాచ్ గెలవడమే కాదు, ఈ క్రమంలో ఎవరికీ సాధ్యం కాని ఒక అరుదైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ కెప్టెన్ మాథ్యూ షార్ట్ పరుగులు చేయడానికి తడబడగా, క్రిస్ లిన్ మాత్రం క్రీజులోకి వచ్చిన క్షణం నుంచే బంతిని బౌండరీల అవతలికి పంపడం మొదలుపెట్టాడు. కేవలం 41 బంతుల్లో 79 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో 6 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. 190కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన లిన్ ధాటికి, 122 పరుగుల లక్ష్యాన్ని అడిలైడ్ జట్టు మరో 35 బంతులు మిగిలి ఉండగానే అలవోకగా ఛేదించింది. నాలుగో ఓవర్లో మిడ్ వికెట్ మీదుగా లిన్ బాదిన సిక్సర్ స్టేడియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మెరుపు ఇన్నింగ్స్ ద్వారా క్రిస్ లిన్ బిగ్ బాష్ లీగ్‌లో 4000 పరుగుల మైలురాయిని చేరుకున్న తొలి ఆటగాడిగా చరిత్ర స ృష్టించాడు. ఇప్పటివరకు 131 మ్యాచ్‌ల్లో 4065 పరుగులు చేసిన లిన్, ఈ లీగ్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఇందులో ఒక సెంచరీ, 32 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా, బీబీఎల్ చరిత్రలో 200 కంటే ఎక్కువ సిక్సర్లు (226) కొట్టిన ఏకైక ఆటగాడు కూడా ఇతనే. 151 సిక్సర్లతో గ్లెన్ మాక్స్‌వెల్ రెండో స్థానంలో ఉన్నాడంటే, లిన్ రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. లిన్ గతంలో ఐపీఎల్‌లో కూడా 42 మ్యాచ్‌ల్లో 1329 పరుగులు చేసి సత్తా చాటాడు. లీగ్ క్రికెట్‌లో ఇంతటి ఘనమైన రికార్డు ఉన్నప్పటికీ, క్రిస్ లిన్ అంతర్జాతీయ క్రికెట్‌లో మాత్రం ఆ స్థాయిలో రాణించలేకపోయాడు. ఆస్ట్రేలియా తరఫున 18 టీ20లు ఆడి కేవలం 291 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. అలాగే 4 వన్డేల్లో 75 పరుగులు చేశాడు. గాయాలు, నిలకడలేమి కారణంగా జాతీయ జట్టులో ఎక్కువ కాలం ఉండలేకపోయినప్పటికీ, టీ20 ఫ్రాంచైజీ లీగ్స్‌లో మాత్రం లిన్ ఇప్పటికీ మోస్ట్ వాంటెడ్ బ్యాటర్ గానే కొనసాగుతున్నాడు.



## రుతురాజ్ గైక్వాడ్ విధ్వంసం..

విజయ్ హజారే ట్రోఫీలో మహారాష్ట్ర కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ తన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో అదుతేమైన సెంచరీతో చెలరేగిపోయాడు. ఉత్తరాఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో విపత్కర పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వచ్చిన రుతురాజ్, బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. కేవలం మ్యాచ్ గెలవడమే కాదు, ఈ సెంచరీతో టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ స్థానానికి గట్టి పోటీని ఇస్తూ సెలెక్టర్లకు స్పష్టమైన సంకేతాలు పంపాడు. జైపూర్‌లో జరిగిన ఈ పోరులో మహారాష్ట్ర జట్టుకు ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. కేవలం 50 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. 113 బంతుల్లో 124 పరుగులు చేసి జట్టు స్కోరును 331 పరుగులకు చేర్చాడు. అతని ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. గైక్వాడ్ తో పాటు సత్యజీత్ బచ్చవ్ (56), రామక ృష్ణ ఘోష్ (47) కూడా రాణించడంతో మహారాష్ట్ర భారీ స్కోరు సాధించింది. 332 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఉత్తరాఖండ్ ఏ దశలోనూ మహారాష్ట్ర బౌలర్లకు పోటీ ఇవ్వలేకపోయింది. సౌరభ్ రావత్ (56) మినహా మిగిలిన బ్యాటర్లంతా విఫలమవడంతో ఆ జట్టు 202 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఫలితంగా మహారాష్ట్ర 129 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. బౌలింగ్‌లో రాజ్‌వర్ధన్ హంగర్గేకర్, సత్యజీత్ బచ్చవ్ తలో మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ సెంచరీ ఇప్పుడు టీమిండియాలో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా రుతురాజ్ ఓపెనర్ అయినప్పటికీ, ఈ మ్యాచ్‌లో నాలుగో స్థానంలో వచ్చి సెంచరీ బాదాడు. భారత వన్డే జట్టులో నంబర్-4 స్థానంలో శ్రేయస్ అయ్యర్ ఆడుతుంటాడు. ప్రస్తుతం అయ్యర్ గాయంతో జట్టుకు దూరంగా ఉండటంతో, అతని స్థానంలో గైక్వాడ్ పాగా వేసేలా కనిపిస్తున్నాడు. ఇటీవలే సౌతాఫ్రికాపై తన తొలి అంతర్జాతీయ వన్డే సెంచరీని నమోదు చేసిన రుతురాజ్, ఇప్పుడు న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు ముందు మళ్ళీ సెంచరీతో మెరవడం విశేషం. గైక్వాడ్ ఇలాగే రాణిస్తే అయ్యర్ తిరిగి జట్టులోకి రావడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పాకిస్తాన్ క్రికెటర్లకు చేదు అనుభవం..

2007లో జరిగిన తొలి టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ చేతిలో పాకిస్తాన్ ఓడిపోయింది. 2 ఏళ్ల తర్వాత పాక్ జట్టు ఎలాగైనా కప్ కొట్టాలని మరోసారి ఫైనల్ చేరింది. పాకిస్థాన్ జట్టు 2009 టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో శ్రీలంకను 8 వికెట్ల తేడాతో ఓడించి చరిత్ర స ృష్టించింది. పాకిస్థాన్ తొలిసారి టీ2 ఛాంపియన్‌గా నిలిచింది. పొట్టి ప్రపంచ కప్ నెగ్గిన రెండో జట్టుగా నిలిచింది. అయితే, ఆ తర్వాత పొట్టి ప్రపంచ విజేత జట్టు మోసపోయిందనే విషయం మీకు తెలుసా.. తమకు జరిగిన మోసం గురించి పాక్ మాజీ క్రికెటర్ సయీద్ అజ్మల్ తాజాగా వెల్లడించారు. సయీద్ అజ్మల్ఒ క మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 2009 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత పాకిస్థాన్ అప్పటి ప్రధాని విజేత పాకిస్తాన్ జట్టులోని ప్రతి ఆటగాడికి 25 లక్షల రూపాయల చెక్కులు ఇచ్చారట. కానీ ఆ చెక్కులు బౌన్స్ అవ్వడంతో పాక్ ప్లేయర్లు ఎవరికీ ఒక్క రూపాయి కూడా దక్కలేదని సంచలన విషయాన్ని వెల్లడించాడు. ఒక పాకిస్థానీ యూట్యూబ్ ఛానెల్‌లో అతిథిగా పాల్గొన్న సయీద్ అజ్మల్ పొట్టి ప్రపంచ కప్ విజేతగా నిలిచాక తమకు ఎదురైన చేదు అనుభవాన్ని వివరించాడు. "మేము 2009 టీ20 వరల్డ్ కప్ గెలిచి పాక్ తిరిగి వచ్చినప్పుడు, మాకు డబ్బు రాలేదు. ఎందుకంటే మేము ఆ తర్వాత శ్రీలంకలో పర్యటించాం. పాకిస్థాన్ అప్పటి ప్రధాని మమ్మల్ని ఆహ్వానించి, ప్రతి ఆటగాడికి 25 లక్షల రూపాయల చెక్కులు ఇచ్చారు. ఆ రోజుల్లో అది చాలా పెద్ద మొత్తం అని అంతా సంతోషించాము. కానీ ఆ చెక్కులు బౌన్స్ అయ్యాయి" అని అజ్మల్ తెలిపాడు. పాకిస్తాన్ ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అవుతాయని అజ్మల్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ చూసుకుంటారని ఆటగాళ్లకు చెప్పారు. కానీ ఈ బాధ్యతను ప్రధానియే చూసుకుంటారని ఛైర్మన్ చేతులు దులుపుకున్నారని అజ్మల్ వెల్లడించాడు. పాకిస్థాన్ క్రికెటర్లకు ఐసిసి నుండి వచ్చిన డబ్బు మాత్రమే దక్కిందని తెలిపాడు. 2009 తర్వాత పాకిస్థాన్ మళ్లీ T20 వరల్డ్ కప్ టైటిల్ గెలవలేదు. ముఖ్యంగా పాకిస్తాన్ లో శ్రీలంక క్రికెటర్లపై దాడి ఘటన తరువాత దశాబ్దానికి పైగా ఆ దేశంలో ఏ జట్టు పర్యటించలేదు. దాంతో పాక్ క్రికెట్ పూర్వ వైభవం కోల్పోయింది. అయితే, 2022లో ఫైనల్ చేరుకుంది. 2022 ఫైనల్లో ఇంగ్లాండ్ చేతిలో పాక్ 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.

# టాక్సిక్ మూవీలో గంగగా నయనతార

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో నయనతార లుక్‌ను టీమ్ రిలీజ్ చేసింది. ఇందులో ఆమె గంగ అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకొని పవర్‌ఫుల్ లుక్స్‌తో నయన్ కనిపించారు. ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్‌లు ఉన్నట్లు మొదటినుంచి వార్తలు వస్తున్నాయి. వాటిని నిజం చేస్తూ చిత్రబృందం ముగ్గురు హీరోయిన్ల లుక్‌లను వరుసగా విడుదల చేసింది. కియారా అడ్వాణీ నదియా పాత్రలో కనిపించనుండగా హ్యుమా ఖురేషీ ఎలిజబెత్ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆయన 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీయఫ్' తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.



# హారర్ ఫాంటసీ కామెడీ సినిమా రాలేదు

## రాజాసాబ్ మొదటి సినిమా అన్న మారుతి

ఇప్పటివరకూ ఇండియన్ స్క్రీన్ మీద హారర్ ఫాంటసీ కామెడీ సినిమా రాలేదని రాజాసాబ్ డైరెక్టర్ మారుతి అన్నారు. రాజాసాబ్ మొదటి చిత్రం అవుతుంది. కథ రాయడానికి సంవత్సరం పట్టింది. ఏడాదిన్నర పాటు మేకింగ్.. పోస్ట్‌ప్రొడక్షన్‌కు కూడా 7 నెలలు పట్టింది. మొత్తం సినిమా నాలుగు గంటలకు పైగా వచ్చిందని మారుతి తెలిపారు. ది రాజాసాబ్' కథను చెప్పడానికి ప్రభాస్ దగ్గరకు వెళ్లినప్పుడు ఆయన 'ఆదిపురుష్' సెట్‌లో రాముడి గెటప్‌లో ఉన్నారు. వినోదాత్మక కథ ఉంటే చెప్పమన్నారు. హారర్ కామెడీ కథ ఉందని చెప్పా. ఆయన వెంటనే ఓకే అన్నారు. ఆయన ఓకే చెప్పిన తర్వాత నేను స్టోరీలో మార్పులు చేసి ఫాంటసీ ఎలిమెంట్స్ యాడ్ చేశానన్నారు. ఇటీవల జరిగిన 'ది రాజాసాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు మారుతి భావోద్వేగానికి గురైన విషయం తెలిసిందే. ప్రభాస్ గురించి చెబుతూ.. 'మీరు ఎదురుగా ఉంటే నా వల్ల కాదు..' అంటూ ఆయన భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్నారు. వెంటనే ప్రభాస్ వేదిక పైకి వచ్చి మారుతిని ఓదార్చారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరలైంది. తాజాగా మారుతి ఓ ఇంటర్వ్యూలో దాని గురించి మాట్లాడారు. నేను ఆ సమయంలో ప్రభాస్ వేదిక పైకి వస్తారని అనుకోలేదు. నేను ఎమోషనల్ కాగానే ఆయన స్టేజ్ పైకి వచ్చి వెనకనుంచి హగ్ చేసుకున్నారు. వెంటనే 'సారీ డార్లింగ్' అని చెప్పా. 'ఫర్వాలేదు. ఈ కన్నీరు హృదయంలో నుంచి వచ్చేవి. నువ్వు ఎమోషనల్ అవుతావని ముందే ఊహించాను. నేను స్టేజ్ పైకి ఆలస్యంగా వచ్చాను. ముందే రావాల్సింది' అని ప్రభాస్ అన్నారు. ఎంత కంట్రోల్ చేసుకున్నా ఎమోషన్ ఆగలేదని మారుతి తెలిపారు.



# నువ్వు నాకు నచ్చావ్.. నేడు రీరిలీజ్

'కొన్ని సినిమాలు డబ్బులు... మరికొన్ని సినిమాలు పేరునీ తీసుకొస్తాయి. గౌరవం మాత్రం చాలా కొన్ని సినిమాలే తీసుకొస్తాయి. 'నువ్వు నాకు నచ్చావ్' అలాంటి ఓ ప్రత్యేకమైన గౌరవాన్ని తీసుకొచ్చిన సినిమా అన్నారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్. ఆయన రచయితగా, విజయ్ భాస్కర్.కె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. వెంకటేశ్, ఆర్తి అగర్వాల్ జంటగా నటించారు. స్రవంతి రవికిశోర్ నిర్మాత. ఈ చిత్రం జనవరి 1న రీరిలీజ్‌గా మరోసారి ప్రేక్షకల ముందుకొస్తోంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడుతూ ఈ సినిమా విడుదలై పాతికేళ్లయింది. ఇప్పటికీ 'నువ్వు నాకు నచ్చావ్' నిర్మాత అంటే నన్ను చూసే విధానం వేరుగా ఉంటుంది. ఈ సినిమా రూపొందడానికీ, ఇంత బాగా రావడానికి ప్రధాన కారణం వెంకటేశ్. నటుడిగా ఎంతో అద్భుతంగా చేశారు. ఇతర నటులు, దర్శకుడు విజయ్‌భాస్కర్, రచయిత త్రివిక్రమ్, సంగీత దర్శకుడు కోటి... ప్రతి ఒక్కరి అత్యుత్తమ పనితీరు ఇందులో కనిపిస్తుంది. అందుకే ఈ సినిమా ఇప్పటికీ అలా నిలిచిపోయింది. ఇప్పటిలా అప్పుడు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఇతరత్రా దేశాల్లో విడుదల చేయలేదు. ఇప్పుడు మాత్రం అన్ని ప్రాంతాల్లోని ప్రేక్షకులూ చూసి ఆస్వాదించేలా భారీస్థాయిలో విడుదలకు సిద్ధం చేశాం' అన్నారు. త్రివిక్రమ్ మాట్లాడుతూ ఈ సినిమా క్రెడిట్ అంతా కథానాయకుడు వెంకటేశ్‌కే దక్కుతుంది. కథ చెప్పిన వెంటనే ఆయన చేస్తానని ముందుకొచ్చారు. అందరి జీవితాల్లో భాగమైన ఓ సినిమా ఇది. కుటుంబ ప్రేక్షకులంతా కలిసి ఓటీటీ, టీవీ మాధ్యమాల్లో చూశారు. సామూహిక అనుభవం కోసం అందరూ కలిసి మరోసారి థియేటర్లలో చూస్తారు' అన్నారు.



# శివాజీని అందుకే ఆపలేదు: నవదీప్

'దండోరా' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ చేసిన కామెంట్స్ చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ఆయన మాట్లాడేసమయంలో నవదీప్ కూడా స్టేజ్‌పై ఉన్నారు. తాజాగా ఈ సినిమా ప్రచారంలో భాగంగా చిత్రబృందం విద్యార్థులతో చిట్‌చాట్ నిర్వహించింది. 'శివాజీ మాట్లాడుతున్నప్పుడు మీరెందుకు ఆపలేదు' అనే ప్రశ్నకు నవదీప్ సమాధానమిచ్చారు. ఎవరైనా వేదికపై మాట్లాడేసమయంలో ఆపడం భావ్యం కాదన్నారు. శివాజీ చాలా సీనియర్ అని చెప్పారు.



# డెబ్యూ ప్రాజెక్టుతో రిస్క్ చేస్తున్న హీరోయిన్

బాలీవుడ్ హీరో టైగర్ ష్రాఫ్, మిలాప్ జవేరి కలయికలో ఓ యాక్షన్ పాక్డ్ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. అయితే వీరిదరి ట్రాక్ రికార్డు గత కొన్ని సినిమాలుగా ఏమంత బాలేదు. బాఘీ4, బడే మియా చోటే మియా, గణపత్ లాంటి సినిమాలు ఫ్లాపైన తర్వాత టైగర్ ష్రాఫ్ మార్కెట్ బాగా డల్ అయింది. అందుకే ఈ సినిమాతో అయినా టైగర్ ష్రాఫ్ కెరీర్ లో కంబ్యాక్ ఇస్తారా లేదా అని అందరూ అనుమానపడుతున్నారు. ఇక మిలాప్ జవేరి కూడా ఈ మధ్య ఫ్లాపుల్లోనే ఉన్నారు. మస్తీ4 సినిమా ఫ్లాప్ గా నిలవగా, ఏక్ దీవానే కీ దీవానియత్ సినిమాతో ఓ మోస్తరు సక్సెస్ దక్కినప్పటికీ, సినిమాను చూసిన చాలా మంది ఆడియన్స్ దాన్ని క్రింజ్ అంటూ ట్రోల్ చేశారు. అలాంటి వారిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టు ఇప్పుడు బాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. ఇక మిలాప్ జవేరి కూడా ఈ మధ్య ఫ్లాపుల్లోనే ఉన్నారు. మస్తీ4 సినిమా ఫ్లాప్ గా నిలవగా, ఏక్ దీవానే కీ దీవానియత్ సినిమాతో ఓ మోస్తరు సక్సెస్ దక్కినప్పటికీ, సినిమాను చూసిన చాలా మంది ఆడియన్స్ దాన్ని క్రింజ్ అంటూ ట్రోల్ చేశారు. అలాంటి వారిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టు ఇప్పుడు బాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఇలాంటి సినిమాతో ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి బాలీవుడ్ లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనున్నారు. కృతి ఇప్పటికే తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాలు చేయగా, ఇప్పుడు బాలీవుడ్ లోకి వెళ్తున్నారు. గతంలో కృతి హృతిక్ రోషన్ సూపర్30 లో నటించినప్పటికీ అందులో కృతి లీడ్ రోల్ చేయలేదు. అందుకే కృతి ఈ సినిమాతోనే బాలీవుడ్ డెబ్యూ చేయనుందని అందరూ భావిస్తున్నారు. అయితే ఈ విషయంలో కృతి డెసిషన్ కరెక్ట్ కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. టైగర్ ష్రాఫ్, మిలాప్ జవేరి కలిసి తీస్తున్న సినిమా ద్వారా కృతి డెబ్యూ జరిగితే అది తన ఫ్యూచర్ ఛాన్సులకు హాని కలిగిస్తుందని అనుకుంటున్నారు. పైగా ఇప్పటివరకు టైగర్ ష్రాఫ్ తో కలిసి డెబ్యూ చేసిన హీరోయిన్ల ట్రాక్ రికార్డు చూసుకుంటే, కృతి రిస్క్ తీసుకుంటున్నట్టే అనిపిస్తోంది. ఓ వైపు టైగర్ ష్రాఫ్, మరోవైపు మిలాప్ జవేరి ఇద్దరూ గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్న టైమ్ లో, కృతి ఈ మూవీతో కాకుండా కాస్త వెయిట్ చేసి ఏదైనా మంచి సినిమాతో డెబ్యూ జరిగితే బావుండేదని అందరూ అభిప్రాయపడుతున్నారు. కానీ కొందరు మాత్రం కృతినే టైగర్ ష్రాఫ్ యొక్క ఫ్లాప్స్ స్ట్రీక్ కు ఫుల్ స్టాప్ పెట్టి, అతనికి లక్కీ హీరోయిన్ గా మారుతుందేమో అని ఆశ పడుతున్నారు.



Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221



# ఇందిరమ్మ చీరల పంపిణీ

**అంకుసాపూర్ (నేటి సాక్షి):** ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అంకుసాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నేడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలకు చీరలు పంపిణీ చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టేకం గంగారం, ఉపసర్పంచ్ దుర్గం లక్ష్మి, జై హనుమాన్ వివో ఓబీలు, దుర్గం కౌసల్య, రేగుంట యశోద, వార్డు సభ్యులు కుడుమేత విమల బాయ్‌తో పాటు సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన సదస్సు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్‌లో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కరుణాకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ట్రాఫిక్ నియమాలు పాటించాలని సీట్ బెల్ట్ ధరించాలని, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపరాదు అతివేగంగా వాహనం నడపకూడదని మరియు సిగ్నల్స్ పాటించాలని తెలియజేశారు. ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివరించారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి, ఫిరోజ్, జానకిరామ్, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కరించిన గ్రామ సర్పంచ్



నేటి సాక్షి నారాయణపేట,:నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని కనుమనూరు గ్రామంలో ప్రజలకు తాగునీరు ఇబ్బంది కలగకుండా గ్రామంలో ఉన్న చెడిపోయిన రెండు బోర్లను గ్రామ సర్పంచ్ అంకిత సురేందర్ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ రవికుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో రిపేర్ చేయించడం జరిగింది. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం చేయబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గరుడ వాహనంపై వేణుగోపాలస్వామి ఊరేగింపు



నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి 31: మండల కేంద్రమైన చౌడేపల్లి లో ముక్కోటి ఏకాదశి. తరువాత ద్వాదశి దినాన గరుడ వాహనముపై శ్రీ వేణుగోపాలస్వామి ఊరేగింపు కన్నుల విందుగా జరిగింది .ఊరేగింపు ఎదుట చెక్కభజనలు కోలాటలు వివిధ గ్రామీణ నృత్యాలు భక్తులను అలరించాయి. పట్టణంలోని అన్ని విధుల గుండా స్వామి వారిని ఊరేగించారు భజన మందిరం దగ్గర గల పుష్కరిణిలో చక్రస్థానం శాస్త్ర సంబంధంగా వైభవముగా జరిగినది .ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ సేవలు మరింత విస్తరిస్తాం

## సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్

**నేటి సాక్షి - మెట్ పల్లి( రాధారపు నర్సయ్య ):** పేదలకు సాయం చేయడానికి ఫౌండేషన్ సేవలను మరింత విస్తరిస్తామని మెట్ పల్లి సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ పేర్కొన్నారు.మెట్ పల్లి సైనిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన పుసులూరి నవ్య అను మహిళ సహకారంతో రోడ్డు పక్కన ఉండే అభాగ్యులకు చలికాలంలో రక్షణగా దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే మరికొన్ని నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. అలాగే మెట్ పల్లి పెద్దమ్మ దేవాలయం వద్ద ఉన్న గోశాలకు నెలకు సరిపడా పశుగ్రాసం అందించారు. ఈ సందర్భంగా సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలని ఉద్దేశంతో ఫౌండేషన్ స్థాపించడం జరిగిందన్నారు. ఫౌండేషన్ తో పాటు కొంతమంది ఉదార స్వభావంతో అందిస్తున్న ఆర్థిక సహాయంతో శివ కార్యక్రామాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ సేవలను మరింత విస్తరించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సైనిక్ ఫౌండేషన్ సభ్యులు పోతుగంటి వినోద్, మిట్టపల్లి కార్తీక్, కోయల్కర్ హరీష్, కురుమ శెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# ధన్వాడ లో మెగా హెల్త్ క్యాంప్

- సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు విజయవంతం



**నేటి సాక్షి,నారాయణపేట, డిసెంబర్ 31,** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో బుధవారంఎయిడ్స్ నియంత్రణ సంస్థకు చెందిన సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం రోజున నారాయణపేట జిల్లా, ధన్వాడ మండల పరిధిలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిపి, షుగర్, హెచ్ఐవి, సిఫిలిస్, హెపటైటిస్ బి మరియు సి, టీబి మరియు జనరల్ పరీక్షలు నిర్వహించి, నిపుణులైన డాక్టర్లచే మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డా. సత్యప్రకాశ్ రెడ్డి ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందదాయకమని ఈ క్యాంప్ లో అన్ని రకాల పరీక్షలు చేయించుకొని ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. అలాగే డా. అనూష, డా.. ముని రహమాన్ డా. అనురాధ గారు & కథలప్ప ఎంపీహెచ్‌యో మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్న ప్రజలందరూ ఈ హెల్త్ క్యాంపు కు వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వారి స్థితిని తెలుసుకొనిఉండాలని అందుకు తగినట్టుగా మందులు తీసుకొని ఆరోగ్యంగా తెలియజేశారు. అలాగే మా గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినందుకు సంపూర్ణ సురక్ష కేంద్రం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్యాంపు ను ఉద్దేశించి ఐ సి టి సి కౌన్సిలర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ హెచ్ఐవి, సిఫిలిస్ తదితర సుఖ వ్యాధుల పట్ల ప్రజలకు అప్రమంతంగా ఉండాలని కోరారు. సంపూర్ణ సురక్ష మేనేజర్ కార్తీక్ కుమార్ మాట్లాడుతూ వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఇంతటి దిగ్విజయం చేసినందుకు పిహెచ్సి స్టాఫ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మైక్రో బయాలజీఅనిత ఎన్ సి డి స్టాఫ్ నర్స్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ నరేష్ ,సత్యనారాయణ రెడ్డి, చరణ్ఎస్., ఎస్ కే ఓ ఆర్ దబ్ల కృష్ణయ్య , మరియ శేఖర్ మరియు పద్మ , ఆశా ఆశ వర్కర్ మరియు, పంచాయతీ సిబ్బంది, గ్రామ యువత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యుటిఎఫ్ చే స్టడీ మెటీరియల్ పుస్తకాలు పంపిణీ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి 31:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం చౌడేపల్లి శాఖ తరపున మండలంలోని 9ఉన్నత పాఠశాలల్లో 400 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి విద్యా సంవత్సరంలో భాగంగా యుటిఎఫ్ కామ్రేడ్స్ అయినటువంటి .నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన 10వ తరగతి మెటీరియల్ విద్యార్థులకు అందజేయడం జరిగినది. ఈ మెటీరియల్ ద్వారా విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తారనే ఉద్దేశంతో అందజేశారు .అదేవిధంగా ఉన్నత పాఠశాలలోని విద్యార్థులలో2025-26 విద్యా సంవత్సరంలో 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించిన విద్యార్థికి రూ 1,01,116లు ప్రోత్సాహక బహుమతిగా అందజేయడం జరుగుతుందని ప్రతి ఒక పాఠశాలలోనూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇ. సహదేవయ్య ప్రధాన కార్యదర్శి జి. లోకనాథ్ రెడ్డి, కోశాధికారి డి. రమేష్ ,జిల్లా కార్యదర్శి సి. జగన్మోహన్ రెడ్డి యుటిఎఫ్ నాయకులైన కె. శంకరయ్య,సి. సూర్య ప్రకాష్ యం.ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన 10వ తరగతి మెటీరియల్ విద్యార్థులకు అందజేయడం జరిగినది. ఈ మెటీరియల్ ద్వారా విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తారనే ఉద్దేశంతో అందజేశారు అదేవిధంగా ఉన్నత పాఠశాలలోని విద్యార్థులలో2025-26 విద్యా సంవత్సరంలో 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించిన విద్యార్థికి రూ 1,01,116లు ప్రోత్సాహక బహుమతిగా అందజేయడం జరుగుతుందని ప్రతి ఒక పాఠశాలలోనూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇ. సహదేవయ్య ప్రధాన కార్యదర్శి జి. లోకనాథ్ రెడ్డి, కోశాధికారి డి. రమేష్ ,జిల్లా కార్యదర్శి సి. జగన్మోహన్ రెడ్డి యుటిఎఫ్ నాయకులైన కె. శంకరయ్య,సి. సూర్య ప్రకాష్ యం.ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

# యూట్యూబర్ అన్వేష్ పై దేశద్రోహం కేసు పెట్టాలి



- కేంద్ర ప్రభుత్వము చొరవ తీసుకుని అన్వేష్ ను దేశానికి రప్పించి దేశద్రోహం కేసులో వెంటనే అరెస్ట్ చేయాలి
- దేశాన్ని ద్వేషించిన హిందూ దేవతలను కించపరిచిన నా అన్వేషణ అన్వేష్ ను కఠినంగా శిక్షించాలి
- భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్

**నేటి సాక్షి జగిత్యాల:** జగిత్యాల భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు, చెట్ల గంగాధర్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల కింద సినీ యాక్టర్ శివాజీ మహిళల వస్త్రాధారణ గురించి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ నా అన్వేషణ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా యాత్రలు చేస్తున్న అన్వేష్ అనే యాత్రికుడు హిందూ దేవతలైన సీతా ద్రౌపదీమాతలను అవమానకరంగా మాట్లాడడమే కాకుండా, దేశాన్నికూడా కించపరిచే విధంగా మాట్లాడటం జరిగిందని, హిందువులందరూ రేపిస్టులని మహిళలను రేపులు చేసే వాళ్లంతా హిందువులేనని చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశాడని, ఇలాంటి వాడి పాస్పోర్ట్ క్యాన్సల్ చేసి దేశానికి రప్పించి కఠినంగా శిక్షించాలని కోరారు. హిందువులు సంఘటితం కాకపోతే ప్రతి ఒక్కరు ఇలా హిందూ మతం మీద విషం కక్కుతూనే ఉంటారని ఇకనైనా హిందువులు జాగృతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్,నాయకులు సింగం గంగాధర్, గాదాసు భూమన్న, కొత్తకొండ బాలన్న,ఎడమల వెంకటరెడ్డి,నరేందుల శ్రీనివాస్, బొందుకూరి శ్రీనివాస్, బాశెట్టి ప్రభాకర్,భాశెట్టి దుబ్బ రాజం, పరంకుశం నరేందర్ సిరిపురం గంగారం తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ్ కొండగట్టు పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్



**నేటి సాక్షి - జగిత్యాల:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కొండగట్టు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రత్యక్షంగా పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రాంతం, వాహనాల పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ రూట్లు, బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన ముఖ్య ప్రదేశాలు తదితర అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు.పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులతో సమావేశమై, బందోబస్తు పరంగా చేపట్టాల్సిన చర్యలపై పలు కీలక సూచనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల రాకపోకలు సజావుగా నిర్వహించాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం




**నేటి సాక్షి డిసెంబర్ 31:** మంచిర్యాల జిల్లా లో కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో నిర్వహించరు ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రస్తుతం వున్న జిల్లా కార్యవర్గ కమిటీ ని రద్దు చేస్తున్నామని, నూతన కార్యవర్గ కమిటీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని త్వరలోనే జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేస్తామని తెలిపారు,ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణ లో ప్రతిఒక్క జిల్లా కాంగ్రెస్ కమిటీ బలోపేతానికి అధికారి కాంగా అర్హతలున్న నాయకులను జిల్లాలోని కార్యవర్గం లోకి తీసుకోవటం జరుగుతుందని తెలిపారుఇకపై పదవులు పొందిన ప్రతి ఒక్క జిల్లా నాయకులకు బాధ్యతలు అప్పగిస్తామని, వారు వారి బాధ్యతల పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని 2029 పార్లమెంటు ఎలక్షన్స్ లో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మంచిర్యాల జిల్లా కార్యవర్గం శక్తి వంచనకు మించి పనిచేయడానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా అబ్జర్వర్ గా విచ్చేసిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ రహమతుల్లా హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తను నాయకునిగా తీర్చిదిద్దే క్రమంలో వారి యొక్క బాధ్యతలను క్షుణ్ణంగా పరిశీలించి రాష్ట్ర జిల్లా మండల బ్లాక్ టౌన్ పరిధిలలోని కాంగ్రెస్ పార్టీ పదవులు నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా,నియోజకవర్గ ప్రస్తుత మరియు మాజీ పిసిసి సభ్యులు,మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మండల, బ్లాక్, టౌన్ అధ్యక్షులు, దీజ, మైనారిటీ,సేవ దళ్,అనుబంద సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని వారి జిల్లా కాంగ్రెస్ పదవుల కోసం దరఖాస్తులను డీసీసీ అధ్యక్షులకు సమర్పించారు.

# మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతర కృషి

- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి
- నారి మహిళా ఆరోగ్య సంకల్పం లో భాగంగా సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి



**నేటి సాక్షి జగిత్యాల టౌన్:** మహిళా అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నియోజకవర్గం పట్టన కేంద్రంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ (సానిటరీ న్యాప్ కిన్ ) కార్యక్రమం లో భాగంగా పట్టణంలోని మహిళలకు న్యాప్ కిన్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేందర్ రెడ్డి గారూ మాట్లాడుతూ నారీ న్యాయ్ కార్యక్రమం ద్వారా మహిళా ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధి దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు నాయకత్వంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ నిలిచిందన్నారు. ఇలా దేశంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వం ద్వారా వచ్చిన నిధులను సద్వినియోగం చేసేందుకు ఉడాన్ ప్రియదర్శిని కార్యక్రమం ద్వారా న్యాప్ కిన్ లను పంపిణి చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళా సంక్షేమం కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి పథకాన్ని మహిళా పేరు పైన ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష్యం గా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. జిల్లాలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పొలాస నందయ్య సహకారంతో జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టత దిశగా సమిష్టిగా ముందుకెళ్తామన్నారు. ప్రజలు ముఖ్యంగా మహిళా లోకం కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వం ను ఆదరించి, ఆశీర్వాదం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ బాధ్యులు నాగ లక్ష్మీ, సంతోషి,మమత, అనిత , అలిశెట్టి మమత తో పాటు మహిళలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా



- నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ బి.చంద్రశేఖర్
- బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బి.చంద్రశేఖర్

**నేటిసాక్షి, నల్లగొండ :** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తాను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన

బి.చంద్రశేఖర్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, సమాచారశాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, డిసిసి బ్యాంక్ సీఈవో శంకర్ నాయక్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, నల్గొండ తహసీల్దార్ మర్యాద పూర్వకంగా ఆహ్వానం పలికారు.

# ఎంపీడీవో రామ్ రెడ్డి సేవలు మరువలేనివి

- ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి
- జిల్లా పంచాయతీ అధికారి రవీందర్



**నేటిసాక్షి : జగదేవపూర్ డిసెంబర్ 31:** జగదేవపూర్ ఎంపీడీవో రామ్ రెడ్డి మండలానికి చేసిన సేవలు మరువలేవని, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, డిఆర్డిఓ జయదేవ్ ఆచార్యులు పేర్కొన్నారు. మండల ఎంపీడీవో గా పనిచేసిన రామ్ రెడ్డి పదవి విరమణ సభను బుధవారం జగదేవపూర్ లో ఎస్ వి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జగదేవ పూర్ మండలానికి ఈవోపీఆర్డిగా వచ్చి పదోన్నతిపై ఎంపీడీవో గా ఇతర మండలాల్లో సేవలందించడం జరిగిందని గుర్తు చేశారు. తిరిగి మళ్లీ జగదేవపూర్ మండలానికి ఎంపీడీవో గా రామిరెడ్డి వచ్చారని వివరించారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని పదవి విరమణ తర్వాత విశ్రాంత జీవితం గడపాలని కోరారు అలాగే పంచాయతీ శాఖపై సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. అనంతరం ఎఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి ఎస్సై కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిరంతరం పల్లెల అభివృద్ధి కోసం కృషి చేశారని ఏ గ్రామానికి వెళ్లిన రామిరెడ్డి అందించిన గుర్తుండి పోయేలా బాధ్యతలను నిర్వర్తించారని చెప్పారు. సమయపాలనకు ఎంపీడీవో రామిరెడ్డి చిరునామా లాంటివారని, కిందిస్థాయి అధికారులను, సిబ్బందిని ఇబ్బంది పెట్టకుండా దగ్గరుండి పనిచేసుకునేలా వ్యవహారిం చారని గుర్తు చేశారు. అతని సేవలను జగదేవపూర్ మండల ప్రజా ప్రతినిధులు ఇతర శాఖల అధికారులు ప్రజలు ఎప్పటికీ మరువలేరని తెలిపారు. అనంతరం నూతన సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, ఇతర శాఖల అధికారులు, కార్యదర్శి, మండల సిబ్బంది ఎంపీడీవో రామిరెడ్డికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ నిర్మల, డిఎల్ పిఓ లత, ఎంపీ ఓ, మొయినుద్దీన్ హౌసింగ్ శాఖ డి ఈ స్రవంతి కవిత ఏఈ విశాఖ, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాలశంగౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు మునీర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు ఎల్లేష్, రాజు, ప్రకాష్, విద్యాధర్, రజిత మల్లేశం, కనకయ్య, పరమేశ్వర్, కుమార్, రజిత, దీన రాజలింగం, రాజు గౌడ్, మహేష్, సురేష్, బాలయ్య, మహేష్ యాదవ్, లోలోకర్ రెడ్డి, కార్యదర్శులు తిరుపతి, విక్రం, నరేందర్, రామ్ రెడ్డి, రాజగోపాల్, మల్లేశం, నవీన్, నాగరాజు, ఏవో వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలు పోసి హత్య



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం బలవంతపూర్ గ్రామ శివారులోని ఆశ్రమంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ పవన్ కుమార్ ను పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య కేసులో ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు,ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ, ఒకటవ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి నారాయణ తీర్పు వెలువరించారు. నేరం చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ముందుగానే పింఛన్లు పంపకం



**నేటి సాక్షి న్యూస్‌డిసెంబర్31:** చౌడేపల్లి మండలం పందిళ్ళపల్లి పంచాయతీ పంపకం జరిగింది.ఈ రోజు రాష్ట్రంలో పెన్షన్ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక్క రోజు ముందే ఫెన్షన్ ఇచ్చి పండుగ వాతావరణం కలిగించడం జరిగింది, ఈ రోజు చౌడేపల్లి మండలం పందిళ్ళపల్లి పంచాయితీ కొత్తపల్లి గ్రామంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకుడు ప్రదీప్ రాజు, పంచాయితీ అధ్యక్షులు సాగిరాజు కిషోర్, సర్పంచ్ కదిరప్ప, ఉపసర్పంచ్ గణేష్ మరియు తేదేపా కార్యకర్తలు, గ్రామస్తులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కళా నెరవేర్చిన అరుణ వెంకటేష్



**నేటి సాక్షి ప్రతినిధి జనవరి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కమ్మేట గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎలక్షన్లలో కమ్మేట రెండవ వార్డు నుండి వార్డు మెంబర్గా బేగరి అరుణ వెంకటేష్ పోటీచేసి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించారు ఈ 50 సంవత్సరాలు పట్టింది గ్రామంలో 50 సంవత్సరాల నుండి ఈ వంశంలో ఎంతో మంది పోటీ చేసి ఓటమిపాలైనారు కానీ ఈ సంవత్సరం డిసెంబర్ 14న జరిగిన ఎలక్షన్లలో ఎట్టి పరిస్థితిలోనైనా గెలవాలని సంకల్పంతో అరుణ వెంకటేష్ బరిలో దిగి రెండో వార్డ్ నుండి ఘన విజయం సాధించారు ఈ విజయాన్ని ఆ తమ బేకరీ వంశీకులకు అంకితం చేస్తున్నానని బ్యాలరీ అరుణ వెంకటేష్ అన్నారు ఈ విజయానికి తోడ్పడిన వారందరికీ మరియు గ్రామ ప్రజలకు పెద్దలకు యువకులకు అందరికీ పేరుపేరునా అరుణ వెంకటేష్ కృతజ్ఞతలు చెప్పారు

## ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో దుర్గమ్మ గుడి నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావుతో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. వార్డు మెంబర్ ఎస్ కొండల్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు కొత్త తిరుపతిరెడ్డి, మామిడి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గానికి సన్మానం



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామ నూతన పాలకవర్గాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. వీఓ స్వరూప, సంఘం అధ్యక్షులు ఎల్కతుర్తి మమత నూతన పాలక వర్గాన్ని శాలువాలతో సత్కరించారు. కొత్తపల్లి సర్పంచ్ గోదరి శోభారాణి, ఉప సర్పంచ్ నోముల రాజేష్ గౌడ్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆంక్షలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**ఎస్సై పి.ఉదయ్ కుమార్**

**ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నిర్వహణ**



**నేటి సాక్షి, ఎండపలి):** నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. డిసెంబర్ 31 బుధవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ఉమ్మడి వెల్గటూర్ మండల పరిధిలోని ప్రధాన రహదారుల కూడలిలో వాహనాల తనిఖీలు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించి బ్రెత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురు పట్టుబడగా, వారి వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... నూతన సంవత్సరం వేడుకలను సురక్షితంగా జరుపుకోవాలని కారాదు వేడుకలు విషాదం అని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని, ఆంక్షలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, గ్రామాలలో పెట్రోలింగ్ కొనసాగుతాయని పేర్కొన్నారు.

# పేరు ప్రతిష్టలు సాధించాలి

**ఏపిఎం నర్సయ్య**



**నేటిసాక్షి : జగదేవపూర్ డిసెంబర్ 31:** మహిళా సంఘాల్లో వివో ఏ లుగా పనిచేసి ప్రస్తుతం సర్పంచులుగా ఎన్నికవ్వడం చాలా అభినందనీయమని గ్రామ అభివృద్ధి సాధించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఏపీఎం నరసయ్య పేర్కొన్నారు. మండలంలోని పలుగుగడ్డ గ్రామంలో వివో ఏ గా పనిచేసిన కనకయ్య ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికవ్వడం అభినందనీయమన్నారు. అలాగే తిగుల్ గ్రామంలో వివో ఏగా పని చేసిన రజిత స్థానిక సంస్థలు ఎన్నికలో గ్రామ సర్పంచిగా గెలుపొందడం అభినందనీయమన్నారు. బుధవారం ఐకెపి కార్యాలయంలో ఆత్మీయ సభను ఏర్పాటు చేశారు. సభలో సర్పంచులైన కనకయ్య, రజితలకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుగడ్డ గ్రామ సర్పంచ్ కనకయ్య చాలా ఏళ్ల నుంచి గ్రామ విఓఏగా పనిచేసి మంచి పేరు సాధించారని తెలిపారు. ఆ గ్రామస్తులు కనకయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం, గ్రామానికి ఆయన చేసిన సేవలే కారణమన్నారు. ఐదేళ్లపాటు సర్పంచిగా మంచి సేవా కార్యక్రమాలతో పాటు గ్రామ అభివృద్ధి సాధించి మంచి పేరు పొందాలని ఆకాంక్షించారు. అలాగే తిగుల్ గ్రామ సర్పంచి రజిత మూడేళ్లకు పైగా పనిచేసి మంచి పేరు సాధించారని తెలిపారు. మహిళకు అవకాశం రావడంతో సర్పంచిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి మహిళ సాధికారత సాధించాలని సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో సీసీలు సుమలత, పుష్పలత, అనురాధ, లింగం, బాలకృష్ణ, రవి, నాగరాజు, ఆయా గ్రామాల వి ఓ ఏ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే

**ఎమ్మెల్సీ దండే విఠల్**

**ప్రజా ప్రభుత్వంతోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయి**



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ 31:** దాహేగం.సిర్పూర్ నియోజకవర్గం దహేగం మండలంలోని భామనగర్,కొంచెం వెల్లి.లో ఎమ్మెల్సీ .ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కుంచవెల్లిలో ఏర్పాటు చేసిన గ్రామ సమావేశంలో .ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని గ్రామాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కలగాలన్న గ్రామ అభివృద్ధి చెందాలన్నా కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందని ఆయన అన్నారు త్వరలోనే సిర్పూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధిపరిచే బాధ్యత తనదని ఆయన అన్నారు ఎన్నికలు కొన్ని రోజులే అని ప్రభుత్వం శాశ్వతంగా ఉంటుందని ప్రభుత్వం చేసిన మంచి పనులే శాశ్వతంగా నిలిచిపోతాయని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీలో నడిచిన కార్యకర్తలకు నాయకులను కంటికి రెప్పలా పాడుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కరెంట్ మీటర్ అడిగితే అధికారుల పోలీసుల దౌర్జన్యం



**నేటి సాక్షి మహబూబాబాద్:** మహబూబాద్ జిల్లాలో పోలీస్ అధికారుల దౌర్జన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ఫీజులు చెల్లించి, డిడి కట్టి, చలాన్ సమర్పించినా ఒక గిరిజన కుటుంబానికి కరెంట్ కనెక్షన్ ఇవ్వకుండా అధికారులు–పోలీసులు కలిసి దౌర్జన్యానికి పాల్పడ్డ ఘటన మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర చర్చకు దారి తీసింది. గూగులోతు భీమా నాయక్ అనే గిరిజన వ్యక్తి తన కొత్త ఇంటికి కరెంట్ కనెక్షన్ కోసం గత 8 నెలలుగా విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా, అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ కోసం ప్రభుత్వం నిర్ణయించిన ప్రక్రియ ప్రకారం డిడి కట్టి, చలాన్ రూ.2800 చెల్లించినప్పటికీ కనెక్షన్ ఇవ్వలేదని ఆరోపించారు.

## ప్రకటనలు ఒకటి - క్షేత్రస్థాయి వాస్తవం మరోటి

ప్రభుత్వం "ఉచిత విద్యుత్", "సులభతర సేవలు" అంటూ ప్రకటనలు ఇస్తున్నా, వాస్తవంగా సామాన్యుడు ఒక కరెంట్ మీటర్ కోసం నెలల తరబడి తిరగాల్సి వస్తోందని బాధితులు విమర్శించారు. లంచం ఇవ్వకుండా పని జరగదన్న పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు.

## ఏఈ హరీష్‌పై లంచం డిమాండ్ ఆరోపణలు

కరెంట్ మీటర్ ఇవ్వాలంటే లంచం ఇవ్వాలంటూ విద్యుత్ శాఖ ఏఈ హరీష్ డిమాండ్ చేసినట్టు భీమా నాయక్ తెలిపారు. దీనిని ప్రశ్నించినందుకు కులపరమైన దూషణలకు పాల్పడ్డారని, ఇది గిరిజనులపై స్పష్టమైన అవమానమని గిరిజన సంఘాలు మండిపడ్డాయి. ఒక ప్రభుత్వ అధికారి ఈ విధంగా ప్రవర్తించడం అత్యంత దురదృష్టకరమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి పోలీస్ స్టేషన్‌లో మరో అవమానం విద్యుత్ అధికారుల వేధింపులపై ఫిర్యాదు చేయడానికి మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన భీమా నాయక్ కుటుంబానికి అక్కడ మరో పరాభవం ఎదురైందని తెలిపారు. ఫిర్యాదు తీసుకోవాల్సిన పోలీసులే అసభ్య పదజాలంతో బెదిరించారని ఆరోపించారు. వీడియో తీస్తే ఫోన్ గుంజుకున్నారన్న ఆరోపణలు ఈ ఘటనను వీడియో తీస్తున్న భీమా నాయక్ కుమారుడు సూర్య ప్రకాశ్ గల్లా పట్టి నెట్టేసి, అతని సెల్ ఫోన్‌ను బలవంతంగా గుంజుకున్నారని టౌన్ ఎస్సై ఎస్ కే సాకీర్‌పై ఆరోపణలు వచ్చాయి. ఇది సాక్ష్యాల చెరిపివేతకు ప్రయత్నమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా

ఈ అన్యాయానికి నిరసనగా భీమా నాయక్ కుటుంబం, గిరిజన సంఘాలు, విద్యార్థి సంఘాలు కలిసి అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించి మీడియాతో మాట్లాడారు. తమకు న్యాయం చేయకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రధాన డిమాండ్లు

గిరిజనులను కులదూషణలు చేసి వేధించిన ఏఈ హరీష్, టౌన్ ఎస్సై సాకీర్‌లపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి అవినీతికి పాల్పడ్డ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలి బాధిత కుటుంబానికి తక్షణమే కరెంట్ కనెక్షన్ ఇచ్చి రక్షణ కల్పించాలి లేకపోతే పోలీస్ స్టేషన్ ముందే ఆమరణ దీక్ష చేపడతామని భీమా నాయక్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వానికే ప్రశ్న

ఒక గిరిజన కుటుంబం కరెంట్ కోసం 8 నెలలు తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?లంచాన్ని ప్రశ్నించినందుకు కులదూషణలు, పోలీస్ బెదిరింపులు ఎదురైతే సామాన్యుడికి న్యాయం ఎక్కడ దొరుకుతుందని ధర్నాలో పాల్గొన్నవారు ప్రశ్నించారు. పాల్గొన్న వారు అడ్వకేట్ మోహన్ నాయక్, సూర్య ప్రకాశ్, స్వప్న బాయి, బాలు నాయక్, రమేష్ నాయక్, కెలోతు సాయి కుమార్, శ్రీకాంత్, కొప్పుల కిరణ్, జానీ, వీరన్న, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# గంజాయి సరఫరా అమ్మకానికి పాల్పడిన నిందితులకు కఠిన శిక్ష

**నేటి సాక్షి - జగిత్యాల:** గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సరఫరా మరియు అమ్మకానికి పాల్గొన్న ముగ్గురు నిందితులకు జగిత్యాల జిల్లా మొదటి సెషన్స్ జడ్జి నారాయణ 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 15,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

నిందితుల వివరాలు:

మారంపల్లి లక్ష్మణ్ నర్సయ్య, వయస్సు 23 సంవత్సరాలు, నివాసం: బాలపల్లి గ్రామం,

2) దొమ్మటి కార్తిక్ వా/శీ శ్రీనివాస్, వయస్సు 24 సంవత్సరాలు, నివాసం: అబ్బాపూర్ గ్రామం,

3) మల్యాల అజయ్ ఎర్రయ్య, వయస్సు 24 సంవత్సరాలు, నివాసం: పెగడపల్లి గ్రామం

తేదీ 16-02-2024 రోజున 0జూ ఇద్దరు వ్యక్తులు బజాజ్ పల్సర్ బైక్ నం. ఋ11జుూ 8312 పై నిషేధిత గంజాయిని సరఫరా చేయడానికి వస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్.ఐ సతీష్ తన సిబ్బందితో కలిసి చిల్వకోడూర్ టి జంక్షన్ తనికిలు నిర్వహిస్తుండగా సాయంత్రం 6:00 గంటల సమయంలో, పల్సర్ బైక్‌పై ఇద్దరు వ్యక్తులు ఒక నల్లటి బ్యాగ్‌తో రావడాన్ని గమనించి వారిని ఆపే ప్రయత్నం చేయగా, వారు తప్పించుకునేందుకు యత్నించారు. పోలీసుల చాకచక్యంతో వారిని పట్టుకోవడం జరిగింది. వారి వద్ద ఉన్న నల్లటి బ్యాగ్‌ను పంచాల సమక్షంలో తెరిచి పరిశీలించగా, నాలుగు గోధుమ రంగు ప్లాస్టిక్ ప్యాకెట్లు, ఒక తెల్లటి ప్లాస్టిక్ కవర్‌లో గంజాయి ఉన్నట్లు గుర్తించడం జరిగింది. మొత్తం గంజాయి బరువు 13.282 కిలోలు, దీని విలువ సుమారు రూ. 2,65,640/- రూపాయలుగా ఉంది. కేసు విచారణలో సేకరించిన ఆధారాలు, నిందితుల ఒప్పుకోలు, సాక్ష్యాలు ఆధారంగా, న్యాయమూర్తి శ్రీ నారాయణ నిందితులకు 7 సంవత్సరాల జైలు శిక్ష మరియు ఒక్కరికీ రూ. 15,000 జరిమానా విధించారు.

## ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ

పై కేసు లో నిందితుల చర్యలు చట్టవిరుద్ధమైనవే కాకుండా, సమాజానికి హానికరమైనవిగా పరిగానీచబడిందని కావున గంజాయి వంటి మత్తు పదార్థాల పెంపకం, సరఫరా, విక్రయం వంటి అక్రమ కార్యకలాపాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ,ఇలాంటి నేరాలకు పాల్పడిన వారెవ్వరూ శిక్ష తప్పించుకోలేరని తెలిపారు. యువత చెడు అల్లవాట్లకు , ఇటువంటి అక్రమ వ్యాపారాలకు దూరంగా ఉండి, చట్టాన్ని గౌరవించి సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి,ఎస్.ఐ సతీష్ ,పి.పి. కే. మల్లేశం గౌడ్ , జమీా ఎస్సై ఎస్. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ ,జమీా కానిస్టేబుల్ రాజు నాయక్,కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

- **కీలక తీర్పును వెలువరించిన ర్ Addl District Sessions Judge శ్రీ నారాయణలి**
- **గంజాయి పెంపకం, సరఫరా మరియు అమ్మకానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు.**
- **జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్**

# ఎన్టీఆర్ పింఛన్ భరోసా కార్యక్రమం



**నేటి సాక్షి 01 జూపాడుబంగ్లా తంగేడంచ :** నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండల లోనీ తంగేడంచ గ్రామంలోని ఎన్టీఆర్ పింఛన్ భరోసా, కార్యక్రమం లో తంగేడంచ సర్పంచ్.ఈశ్వర్ రెడ్డి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ . పిక్కిలి శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ని అన్నీ గ్రామాల్లో పింఛన్లు పండగ వాతావరణం నెలకొంది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సామూహిక పింఛన్లు ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31 రాష్ట్ర వ్యాప్తంగా కొత్త ఏడాది సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉదయం నుండి సచివాలయ సిబ్బంది తో లబ్ధిదారుల ఇళ్ల దగ్గరకు వెళ్ళి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పౌస్ పింఛన్ గొల్ల నరసింహులు భార్య కు స్పౌస్ పింఛన్ ల ద్వారా గొల్ల లక్ష్మీదేవికి పెన్షన్ అమౌంట్ ఈశ్వర్ రెడ్డి చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. పిక్కిలి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇది ఊరురా పింఛన్ ల పండుగ లా, సాగింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం. తంగేడంచ గ్రామం అవ్వ తాతలను పలకరించి మీకు ప్రతి అవసరతను తీర్చడానికి మన కూటమి ప్రభుత్వం ముందుంది అని భరోసా ఇచ్చారు. గ్రామంలో పర్యటించి సచివాలయ సిబ్బంది తో కలిసి పింఛన్ దారులకు పింఛన్ అందజేశారు. అంతేకాకుండా ప్రజలకు పింఛన్ గురించి కొన్ని అవగాహన కార్యక్రమం లో ముఖ్యమైన విషయాలు చెప్పడం జరిగింది. అందరూ వితంతువు లకు, 4000, వికలాంగులకు, 6000, కూటమి ప్రభుత్వం మీ ఇంటిదగ్గరీ కే తీసుకువస్తున్నారు. కాబట్టి మీరందరూ తప్పకుండా సచివాలయ సిబ్బంది కి సహకరించాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది. వెల్ఫేర్ అసిస్టెంట్, సాయి కిరణ్ ఏఎన్ఎం. శ్వేత, మహిళా పోలీస్, కారుణ్య, ఫీచరీస్ హానోకు అగ్రికల్చర్ ప్రసన్న, ఆశలు రాములమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో మొదలైన నూతన సంవత్సరం



నేటిసాక్షి,డిసెంబర్31:

నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామాలలో నూతన సంవత్సరం వేడుకలను జరుపుకునేందుకు వివిధ గ్రామాల యువకులు విద్యార్థులు కేకు కులను చేసేటందుకు బేకరీల వద్ద బుధవారం నాడు సాయంత్రం సందడే సందడిగా మారింది... బుధవారం నాడు రాత్రి కేకులు కట్ చేసేటందుకు తీసుకొని వెళుతున్నామని యువకులు విద్యార్థులు విద్యార్థినిలు చెబుతున్నారు. 2026 కు స్వాగతం పలుకుతున్నామని, అందరూ క్షేమంగా ఉండాలంటూ ఆ భగవంతున్ని కోరుతున్నామని యువకులు విద్యార్థులు అంటున్నారు.

- **నారాయణపేట 2026 సందడి...**
- **కేకుల కోసం బేకరీల వద్ద దడే సందడి సందడి సందడి...**
- **2026 కు స్వాగతం.. సుస్వాగతం పలుకుతున్న గ్రామాల యువకులు విద్యార్థులు ప్రజలు....**

# ప్రతి వాకర్‌కి హెల్త్ కార్డు




నేటి సాక్షి తిరుపతి డిసెంబర్ 31 : మూడు జోన్లలోని 1800 వాకర్స్ అసోసియేషన్ ల సభ్యులకు ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డు అందించి వారి ఆరోగ్య రక్షణ కోసం 15 నుంచి 20% రాయితీతో ఎం ఓ యు చేసుకున్న అత్యాధునిక కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టం ఉన్నట్లు ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి రాజు వెల్లడించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుపతిలో వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ రవిరాజు, వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రటరీ కోనేటిరవిరాజు, ట్రేసురర్ మునికృష్ణ యాదవ్ లకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా 40 ఏళ్ల క్రితం పదిమంది సభ్యులతో ఏర్పాటైన వాకర్స్ అసోసియేషన్ నేడు లక్షలాది మంది సభ్యులతో,1800 అసోసియేషన్లతో,ఏడు కోట్ల స్థిర నిధితో అంతర్జాతీయ స్థాయిలో ఎదుగుతుందన్నారు. 90 శాతం పైగా ప్రభుత్వ ఆరోగ్యశ్రీ కార్డులు లేని వృద్ధాప్యంలో ఉన్న వాకర్ సభ్యులకు హెల్త్ కార్డులు అందించి వైద్య సేవలు పొందే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని డివిజన్లోని వాకర్స్ అసోసియేషన్ ల ఐక్యతకు కృషి చేయనున్నట్లు తెలిపారు. బాగా వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకుని విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు మౌలిక వసతులు కల్పించే దిశగా వాకర్స్ అసోసియేషన్ లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. లైన్స్ క్లబ్ చాంబర్ ఆఫ్ కామర్స్ తదితర సంస్థలకు ధీటుగా అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. మీడియా కోఆర్డినేటర్ గా సీనియర్ జర్నలిస్ట్ సుకుమార్ ను నియమించారు. తిరుపతిలో ఏడాది తర్వాత భారీ స్థాయిలో కాన్వకేషన్ సభను 302 జిల్లా గవర్నర్ రామచంద్రారెడ్డి, కన్వెన్షన్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరిలో గవర్నర్ రామచంద్రారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం కర్నూలులో నిర్వహించనున్నట్లు తెలిపారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో తమ వంతు కృషి శక్తి వంచన లేకుండా చేస్తామన్నారు. అనంతరం డాక్టర్ రవి రాజు రామచంద్రారెడ్డి ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ కోనేటి రవి రాజు ముని కృష్ణ యాదవ్ గురుస్వామి కృష్ణంరాజు బాబు నాయుడు కొండారెడ్డి డాక్టర్ శ్రీహరి నాయుడు మీడియా కోఆర్డినేటర్ సుకుమార్ లను క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సుబ్రమణ్య రాజు చంద్రలు మెమెంటో అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

- వాకర్స్ అసోసియేషన్ ల ఐక్యతకు కృషి
- మీడియా కోఆర్డినేటర్ నియామకం
- ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు అభినందన సభలో వెల్లడి

# తుమ్మలగుంటలో... వైభవంగా ద్వాదశి వేడుకలు..

- వైకుంఠ ద్వార దర్శనంకు భారీగా క్యూకట్టిన భక్తులు
- అందరికీ దర్శనం చేయించిన చెవిరెడ్డి మోహిత్రెడ్డి
- ఆలయం లోపల అర్చన, హారతి కొనసాగింపు

నేటి సాక్షి తిరుపతి: వైకుంఠ ఏకాదశి పర్వదినాన తుమ్మలగుంట ఆలయం భక్తులతో కిటకిటలాడగా ద్వాదశి రోజున కూడా ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు భక్తులు తాకిడి తగ్గలేదు. ఆలయం వెలుపల క్యూలైన్లలో భక్తులు నిలబడగా వీలైనంత త్వరగా దర్శనం కల్పించాలని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి సిబ్బందికి సూచించారు. ఆయనే దగ్గరుండి ఆలయంలోపల భక్తులు అందరికీ దర్శనం చేయించారు. భక్తులకు అర్చన, హారాతులతో పాటు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. వైకుంఠ ద్వారంలో భక్తులు ఆలస్యం చేయడం వల్ల క్యూలైన్లు ముందుకు కదలకపోవడంతో వేగంగా నడవాలని భక్తులకు వాలంటీర్ల ద్వారా సూచనలు చేయించారు.

## ద్వాదశి ప్రత్యేక పూజలు

ఆలయంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి ద్వాదశి పూజలను నిర్వహించారు. ఏకాదశి మరుసటి రోజున స్వామి వారికి నివేదించే దైనందిన పూజా కార్యక్రమాలను యదావిధిగా పూర్తి చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు అభిషేకం నిర్వహించి భక్తులకు కనువిందు కలిగించారు. అలాగే చక్రతాళ్వార్కు అభిషేకం చేసి భక్తులకు ఆ నీటిని తీర్థంగా పంపిణీ చేశారు.

## వైకుంఠ ద్వారంలో పలువురు ప్రముఖులు

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన వైకుంఠ ద్వారంలో పలువురు ప్రముఖులు ప్రవేశించారు. చిత్తూరు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త విజయానందరెడ్డి కుటుంబ సమేతంగా తన అనుచరులతో కలసి స్వామిని దర్శించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి వారికి సాదర స్వాగతం పలికి దర్శనం చేయించారు. అలాగే వైకుంఠ ద్వార ప్రవేశం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే పలువురు రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సైతం ఆలయంలో స్వామిని దర్శించి వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.

## వేడుకగా స్నపన తిరుమంజనం

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం ముగిసిన తరువాత ద్వాదశి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవర్లును పుష్కరిణి వద్దకు తీసుకువెళ్లి చక్రతాళ్వార్లతో కలపి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజన సేవను నిర్వహించారు. వేద మంత్రాలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల మద్యన తిరుమంజనం



సేవను కన్నుల పండువుగా నిర్వహించారు. ఆ తరువాత పుష్కరిణి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుంగదభరిత నీటిలో చక్రతాళ్వార్ను ముంచి పవిత్రస్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి, కుమారులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్రెడ్డిలు పాల్గొన్నారు.

## నేడు భక్తులకు అందుబాటులో వైకుంఠ ద్వారం

నూతన ఆంగ్ల సంవత్సరంను పురస్కరించుకుని గురువారం వైకుంఠ ద్వారంను తెరచి వుంచుతున్నట్టు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి తెలిపారు. భక్తులు స్వామిని దర్శించి వైకుంఠ ద్వార ప్రవేశం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

# ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు.



- మానాల ఉపా సర్పంచ్ దాసరి అశోక్..

నేటి సాక్షి ప్రతినిధి రుద్రంగి : వేములవాడ నియోజకవర్గ ప్రజలకు రుద్రంగి మండలం మానాల గ్రామ ఉపా సర్పంచ్ దాసరి అశోక్ ముందస్తు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ నియోజకవర్గం లో గెలిచినా ముదిరాజ్ సోదరులకు సోదరిమణులకు సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డు సభ్యులుగా గెలిపొందిన వారందరికీ ముందస్తు గా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడ, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, కథలాపూర్, మేడిపెల్లి, భీమారం, మండలాలలో ముదిరాజులు ఇదే చైతన్యం తో రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ లుగా గెలవాలని అందరి మన్ననలు పొంది ప్రజాసేవ చేయటానికి ముందుకొచ్చి ముదిరాజులందరిని చైతన్య పరుస్తూ బతుకు బాగు కోసం ఒక మార్పును తీసుకరావాలని అన్నారు. గెలిచినా గౌరవ సభ్యులందరినీ పేరుపేరునా కోరుచున్నాను. మార్పుకోసం అడుగులు ముందుకు వేద్దాం. ఇతరులతో విలువగా బతుకుదాం. రాబోయే నూతన ఏడాది ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలు, ఆనందాన్ని తీసుకురావాలని కోరుకుంటున్ననని ఆకాంక్షించారు. వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోంది. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నో ఆశలు, ఆనందాలు, సంతోషాలను మోసుకువస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదామని చెప్పుకొచ్చారు.

# మక్కన్ సింగ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం

నేటి సాక్షి - కోరుట్ల: కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద మక్కాన్ సింగ్ ఠాగూర్ చిత్రపటానికి స్వర్ణకార మరియు వ్యాపార యువజన సంఘ సభ్యులు బుధవారం క్షీరాభిషేకం చేశారు. హైదరాబాద్ అసెంబ్లీ సమావేశశీ లో మక్కాన్ సింగ్ ఠాగూర్ స్వర్ణకార మరియు ఆవుసుల కంసాలి వృత్తి వారి ఆవేదన గురించి మాట్లాడారు.వారు ఎంతో కష్టపడి చిన్న చిన్న బంగారు ఆభరణాలు తయారు చేయడంతో వారు వృత్తి సమయంలో కళ్ళు దగ్గరగా చేసి చూడడం మరియు పని వల్ల ఎన్నో నష్టాలు ఎదుర్కొంటున్న స్వర్ణకార సభ్యులను రాష్ట్ర ప్రభుత్వ 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారని పేర్కొన్నారు.తమ కులవృత్తి సాదకబాధకాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినందుకు ఆయనకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అద్యక్షులు ఇందూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల ప్రశాంత్, జిల్లా ప్రతినిధి కనపర్తి సత్యనారాయణ, రాష్ట్ర స్వర్ణకార కార్యదర్శి పబ్బోజి లక్ష్మినారాయణ, మండలోజు రవిందర్,



వ్యాపార అధ్యక్షులు బెజ్జారపు పెద్దోళ్ళ శ్రీనివాస్, కార్యదర్శి తొగిటి రమేష్యువజన అద్యక్షులు దురిశెట్టి కరుణాకర్ సదానంద చారి, గిన్నెల శ్రీకాంత్, శ్రీరాముల శ్రీనివాస్, దురిశెట్టి నాగరాజు, సాయికృష్ణమరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు



నేటి సాక్షి ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ధర్మసాగర్‌లో బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కాలేజీ పక్కన శ్రీ హయగ్రీవ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణమై ఐదు సంవత్సరాలు అయినది కానీ భక్తులకు ఎవరికి తెలియకపోవడంతో స్వామివారి దర్శనానికి చాలా తక్కువ మంది వచ్చేవారు ఇటీవల సంవత్సరము నుండి భక్తులకు ఒకరి ద్వారా ఒకరికి తెలియడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు పాల్గొన్న వారిలో కోరుకున్న కోరికలు స్వామివారిని దర్శించుకున్న వారిలో నెరవేరుతున్నాయని తెలియడంతో ముక్కోటి ఏకాదశి నాడు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఉత్తర దార దర్శనం చేసుకున్నారు వచ్చిన భక్తులు చాలామంది ఆలయం గురించి ఎవరికీ తెలియకపోవడంతో ఇన్ని రోజులు రాలేకపోయామని అనుకుంటున్నారు స్వామి వారి గుడిలో దర్శనం చేసుకున్న వారిలో స్వామివారి సన్నిధిలో కూర్చొని చాలా ఆనందం పొందినారు స్వామివారి ఆలయంలో ఉన్న పంతులు కూడా భక్తులకు ఆలయ విశిష్ట గురించి స్వామి వారి గురించి భక్తులకు తెలియజేస్తున్నారు . మండలంలో నుండి వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు ముక్కోటి ఏకాదశి నాడు ఆనందంతో స్వామివారి దర్శనం పొందినారు

# కొత్త సంవత్సరం అందరికీ శుభం కలగాలి

## చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



నేటి సాక్షి తిరుపతి: చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ప్రజలు అందరికీ నూతన ఆంగ్ల సంవత్సరం కలసి రావాలని, అందరికీ శుభం కలగాలని మనసారా కోరుకుంటున్నట్టు చంద్రగిరి నియోజకవర్గం వైఎస్‌ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. కొత్త సంవత్సరం అన్ని వర్గాల ప్రజలకు కలసి రావాలని, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు, తలకోన శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆశీస్సులు, పాకాల శ్రీ వల్లీదేవ సేన సుబ్రమణ్యేశ్వరస్వామి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలి

## జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య




నేటి సాక్షి తిరుపతి: పట్టాదారు పాస్ పుస్తకాలను పట్టాదారులకు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని వీసీ హాల్ నుండి డిఆర్ఓ నరసింహులు తో కలిసి జిల్లాలోని ఆర్డీఓలు, తహశీల్దార్లు, వీఆర్ఓలు, మండల సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యేలు మరియు ప్రజా ప్రతినిధుల సమక్షంలో 02.01.2026 నుండి బీహెచ్‌పీ పాస్‌బుక్‌లను జారీ చేయాలని ఆదేశించారు. పాస్‌బుక్‌లను సరైన రసీదుతో నేరుగా పట్టాదారులకు పంపిణీ చేయాలన్నారు., మ్యుటేషన్లు మరియు పెండింగ్‌లో ఉన్న సేవలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అందరినీ ఆదేశించారు

# బాధిత కుటుంబాలకు కొప్పుల పరామర్శ



నేటి సాక్షి, ఎండపలి: మండలంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటించి వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను బుధవారం పరామర్శించారు. కొత్తపేట గ్రామంలో బీఆర్ఎస్ యువ నాయకులు కుశనపల్లి రవింధర్ తండ్రి చంద్రయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఓదార్పు అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గౌరెల్లి లక్ష్మణ్ రావు, గాజుల బుచ్చమ్మ లు మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ప్రజల కష్ట, నష్టాలలో తోడుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామడుగు రాజేష్, కోడి గంగయ్య, బండి సురేష్, ఉప్పు రాజయ్య, గౌరి చిరంజీవి, కొదురుపాక సతీష్, తిరుపతి రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# బలమైన అడుగులకు పునాది



**నేటి సాక్షి తిరుపతి :**"2025" బలమైన అడుగులకు పునాది వేసి, ఓ మైలురాయి నిలిచిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయ పడ్డారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకునేందుకు పునాదులేసిందని చెప్పారు. చిత్తూరు పార్లమెంటు దశను మార్చేదిశగా.., గొప్ప సంస్కరణలకు నాంది పలికిందన్నారాయన. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 2047 విజన్ను సాకారం చేసేందుకు దోహదం చేసిందన్నారు. 2025కు వీడ్కోలు పలుకుతూ.., 2026 ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నట్లు బుధవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. అదే సమయంలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు ఆయన ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా 2025లో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధిలో తాను భాగస్వామ్యమైన అంశాలను నెమరు వేసుకున్నారు. 2024-2025 వార్షిక సంవత్సరంలో చిత్తూరు పార్లమెంటు పలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామీణ ప్రాంతాల ప్రగతిలో భాగంగా సిసి రోడ్లు, అఃగన్ వాడి సెంటర్లకు ప్రహరీ గోడల నిర్మాణాలు, గోకులం షెడ్లు, పశువు దాహార్తిని తీర్చేందుకు తొట్ల ఏర్పాటు కోసం సుమారు 5కోట్ల రూపాయల ఎంపీ నిధులు, అదేవిధంగా 7 వరకు నరేగా ఫండ్స్ మంజూరు చెసినట్లు పేర్కొన్నారు. ఇందులో కొన్ని పనులు పూర్తి కాగా, మరికొన్ని ప్రారంభ దశలో ఉన్నాయన్నారు. చిన్న తరహా, పెద్ద తరహా పరిశ్రమల ఏర్పాటుతో చిత్తూరు పార్లమెంటులో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపవచ్చునన్న దృఢ సంకల్పంతో చిత్తూరు కేంద్రంగా ఎం.యస్.ఎం.ఈ ల పై యువతీ యువకులకు అవగాహన సదస్సును నిర్వహించి, యువతను చైతన్య పరిచినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇది సత్ఫలితాలను ఇస్తోందన్నారు. చిత్తూరు పార్లమెంట్ పరిధిలో ఏటా మామిడి రైతుల పడుతున్న కష్టాలను తాను స్వయంగా చూశానని చెప్పిన ఎంపీ దగ్గుమళ్ళ,.. చిత్తూరు పార్లమెంటు వేదికగా మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రం దృష్టిలో ఉంచి, మ్యాంగో బోర్డు సాధన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సుమారు 50 లక్షల రూపాయల వరకు ఆర్తులకు ఆపన్న హస్తాన్ని అందిచినట్లు చెప్పారు. అలాగే పాకాల రైల్వే స్టేషన్కు సంబంధించి, రైల్వే డిపో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంలో కదలికలు తీసుకొచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా చిత్తూరు నుంచి కాట్పాడి వరకు రైల్వే డబుల్ ట్రాక్ రోడ్లు.., కాణిపాకం , కుప్పం మీదుగా బెంగళూరు వరకు జాతీయ రహదారుల ఏర్పాటుకు తన శ్రమ ఫలితంగా బీజం పడిందన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో లక్షల రూపాయలతో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేసినట్లు చిత్తూరు ఎంపీ గుర్తు చేశారు. కుప్పం, చిత్తూరు కేంద్రంగా కేంద్రీయ విద్యాలయాల స్థాపనకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. తాజాగా ఎంపీ నిధులతో జీడి నెల్లూరు నియోజకవర్గంలోని పంచాయతీలకు 20 ఈ- ఆటోలను అందించిన విషయాన్ని ఆయన సందర్భంగా తెలియజేశారు. ఏది ఏమైనా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి పరంగా 2025 సంవత్సరం ఓ మైలురాయి నిలిచిందనడంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకునేందుకు పునాదులేసింది.
- చిత్తూరు పార్లమెంటు దశను మార్చేదిశగా.., గొప్ప సంస్కరణలకు నాంది పలికింది
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 2047 విజన్ను సాకారం చేసేందుకు దోహదం చేసింది
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు
- చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

# ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ...



- ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం
- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేపడుతుంది
- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**నేటి సాక్షి తిరుపతి రూరల్,:** డిసెంబర్ 31వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా తిరుపతి రూరల్ మండలం పరిధిలోని అవిలాల పంచాయతీలో అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 1వ తేదీ ఆంగ్ల నూతన సంవత్సరం కావడంతో ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదీన కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దానిలో భాగంగా అవిలాల పంచాయతీలో ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుల ఇంటివద్దకు వెళ్లి పింఛను పంపిణీ చేసి.... పంచాయతీలోని సమస్యలను అడిగి తెలుసుకన్నారు. తిరుపతి రూరల్ మండలంలో 100% పింఛను పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే కూటమి ప్రభుత్వం ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుంది అని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# వెంపర్లాడమే ధ్యేయంగా పెట్టుకుందని పెద్దిరెడ్డి విమర్శలు..

- వైయస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే నిజానిజాలు బయటొస్తాయి.. రామచంద్రారెడ్డి

**నేటి సాక్షి, అన్నమయ్య :** రాష్ట్ర ప్రజలకు మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం రాష్ట్ర ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు పూర్తవుతుందని ఈ రెండేళ్లలో ఒక అభివృద్ధి పథకం గాని సంక్షేమ పథకం కానీ పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. అప్పుల కోసం వెంపర్లాడమే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందని దోచుకున్న డబ్బులు విదేశాల్లో దాచుకుంటున్నారని ఆరోపించారు. నేడు లండన్ పర్యటన అని చెప్పి సింగపూర్లో వ్యాపార లావాదేవీలు చూసుకుంటున్నారని వదంతులు వస్తున్నాయన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే నిజానిజాలు బయటకు వస్తాయన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. హామీల అమల్లో చంద్రబాబు, వైయస్ జగన్□కు తేడా ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సూచించారు. "కరోనా సమయంలో కూడా ఇచ్చిన మాట మీద నిలబడిన గొప్ప వ్యక్తి వైఎస్ జగన్ రెండు సంవత్సరాలు కూడా పూర్తి కాకుండానే రెండు లక్షల కోట్లు అప్పు చేశారు. తెచ్చిన అప్పులు ఏ పథకాలకు వినియోగిస్తున్నారు, ఏ ప్రాజెక్టులు కడుతున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో వీటన్నిటినీ వెలికితీసే పరిస్థితి వస్తుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతూ అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఈ ఏడాది నుంచి పార్టీ శ్రేణులు మరింత శ్రమించి పార్టీని బలోపేతం చేయాలని కోరుతున్నానని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు..



## కరెంటు సమస్యలపై ఏఈ కలవడం జరిగింది



నేటి సాక్షి ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిన్నమంగలారం గ్రామం లో తరచుగా వస్తున్న కరెంట్ ఇబ్బందుల పరిష్కారం కొరకు చిన్నమంగలారం గ్రామ ఉప సర్పంచ్ శ్రీ అవిషిపేట ఆంజనేయులు గౌడ్ గారు మరియు సర్పంచ్ శ్రీమతి తలారి లక్ష్మీ బాలయ్య గారి తనయుడు శ్రీ తలారి నరేష్ చిలుకూరుసార్ని కలిసి సమస్యలను వివరించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగులపల్లి రాములు గారు , అదెట్ల వాసుదేవులు గారు,మరియు గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోరు వేయించిన వార్డు సభ్యురాలు



**నేటి సాక్షి:** శంకరపల్లి మండల పరిధిలోని టంగటూరు గ్రామంలోని ఒకటవ వార్డులో నీటి కొరత తీవ్రంగా ఉన్నది. వార్డులో నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడి వార్డు సభ్యురాలు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్థానిక వార్డు మెంబర్ సమంత జంగయ్య తన సొంత నిధులతో బుధవారం రాత్రి బోరు వేయించారు. నీటి కొరతను తీర్చినందుకుగాను ప్రజలు వార్డు సభ్యురాలికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తలారి శ్రీనివాస్, చాకలి జంగయ్య, చాకలి కిష్టయ్య, చాకలి బుచ్చయ్య, కావలి మల్లేశం పాల్గొన్నారు.

## నాసిపిరెడ్డి దశరథరెడ్డికి ఘన సన్మానం. .



**నేటి సాక్షి తిరుపతి:** చిత్తూరు జిల్లా, వెదురుకుప్పం మండలం, పచ్చికాపలం పంచాయతీ, నక్కలాంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన నాసిపిరెడ్డి గారి దశరథరెడ్డిని నడవలూరు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బుధవారం నక్కలాంపల్లి లో నాసిపిరెడ్డి దశరథ రెడ్డి పదవి విరమణ చేసి స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. 30 సంవత్సరాలుగా రామచంద్రపురం, వెదురుకుప్ప మండలాల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. నాసిపిరెడ్డి దశరథరెడ్డి జన్మదినం, పదవీ విరమణ ఒకే రోజు కావడంతో మిత్రులు అభిమానులు దుశ్యాలువ, గజ పూలమాలలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలియజేశారు. దశరథ్ రెడ్డి తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరుకుంటూ అభిమానులు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ జ్ఞాన శేఖర్ రెడ్డి, రజిని, కమలాకర్ రెడ్డి, ఎన్.యోగానంద రెడ్డి, సతీష్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శునకాలకు నిలయాలుగా పాఠశాల గదులు

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి31:** మండలకేంద్రంలోని ఉన్నతపాఠశాల ఆవరణంలో నాడు-నేడు ఫేజ్-2 పథకంలో అదనపు తరగతిగదులు 8భవనాలు మంజూరైయ్యాయి. పాఠశాలలో 702 మంది విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారు. నాలుగు భవన నిర్మాణ పనులు ప్రారంభించి మధ్యలో పనులు ఆపేశారు. గత ప్రభుత్వంలో నిర్మాణ పనులు చేపట్టి ఆపినప్పటినుంచి ప్రస్తుత చంద్ర బాబు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ఆభవనాల్లో నేడు శుకకాలకు నిలయాలుగా మారాయి. వీధి కుక్కలు పిల్లలను పోషించుకోవడానికి స్థావరంగా మలుచుకొన్నాయి. మరికొన్ని రూముల్లో వెనకబడిన బెంచీలకు స్టాకు రూముంగా మారింది. ఈ విషయమై హెచ్ఎం నాగరాజారెడ్డిను వివరణ కోరగా నిధులు మంజూరుచేస్తే పనులు పూర్తిచేయిస్తామని చెప్పారు.

# మెట్‌పల్లిలో బయటపడ్డ భారీ 'హనీ ట్రాప్' ముఠా.




- రౌడీ షీటర్ నేతృత్వంలో విచ్చలవిడి దందా
- ఉచ్చులో పడితే నగ్న వీడియోలు తీసి బ్లాక్ మెయిల్
- ముగ్గురు నిందితుల అరెస్ట్, ముగ్గురు పరారీ
- వ్యాపారి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు
- రౌడీ షీటర్ సహా ముగ్గురు కటకటాల్లోకి

**నేటి సాక్షి - మెట్‌పల్లి:** అమాయక వ్యక్తులను, ముఖ్యంగా ధనవంతులను టార్గెట్ చేస్తూ మహిళలతో వల వేసి, ఏకాంతంగా ఉన్న సమయంలో నగ్న వీడియోలు తీసి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ఒక ప్రమాదకరమైన హనీ ట్రాప్ ముఠాను మెట్‌పల్లి పోలీసులు ఛేదించారు. ఈ ముఠాకు నాయకత్వం వహిస్తున్న రౌడీ షీటర్ కోరుట్ల రాజుతో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

### ఇదీ 'హనీ ట్రాప్' ముఠా.

పోలీసుల కథనం ప్రకారం.. మెట్‌పల్లి దుబ్బవాడకు చెందిన కోరుట్ల రాజ్‌కుమార్ అలియాస్ రాజుపై గతంలోనే పలు కేసులు ఉండటంతో పోలీసులు రౌడీ షీట్ ఓపెన్ చేశారు. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో రాజు, భర్తకు దూరంగా ఉంటున్న బలుమూరి స్వప్న అనే మహిళతో చేతులు కలిపాడు. వీరిద్దరితో పాటు బట్టు రాజశేఖర్, సుంకిటి వినోద్, పులి అరుణ్, మాగాని దేవా నర్సయ్యలు ఒక ముఠాగా ఏర్పడ్డారు.

### ఇలా 'స్కెచ్' వేశారు.!

మెట్‌పల్లి హనుమాన్ నగర్‌లోని బచ్‌పన్ స్కూల్ సమీపంలో ఒక గదిని అద్దెకు తీసుకున్న ఈ ముఠా, మహిళల పట్ల బలహీనత ఉన్న ధనవంతుల ఫోన్ నంబర్లు సేకరించేవారు. స్వప్న వారితో ఫోన్లో కవ్వించి మాట్లాడుతూ తన గదికి రప్పించేది. బాధితులు లోపలికి వెళ్లి నగ్నంగా ఉన్న సమయంలో, నిందితులు ఒక్కసారిగా గదిలోకి ప్రవేశించి సెల్ ఫోన్లలో వీడియోలు తీసేవారు. ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెడతామని బెదిరించి లక్షలాది రూపాయలు వసూలు చేసేవారు. ఇప్పటికే ఈ ముఠా పలువురిని బ్లాక్ మెయిల్ చేసినట్లు విచారణలో తేలింది.

### తాజా ఘటనతో వెలుగులోకి..

మూడు నెలల క్రితం మెట్‌పల్లికి చెందిన ఒక వ్యాపారిని టార్గెట్ చేసిన ఈ ముఠా, ఈ నెల 28న ప్లాన్ ప్రకారం గదికి పిలిపించి నగ్న వీడియోలు తీసింది. విషయం బయటకు రాకుండా ఉండాలంటే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, లేదంటే చంపేస్తామని బెదిరించారు. బాధితుడు ధైర్యంతో పోలీసులను ఆశ్రయించడంతో ఈ ముఠా గుట్టు రట్టయింది.

### అరెస్టయిన వారు వీరే.!

ప్రధాన నిందితులైన కోరుట్ల రాజ్‌కుమార్ (రౌడీ షీటర్)..మాగని దేవా నర్సయ్య..బలుమూరి స్వప్నలను అరెస్ట్ చేశారు. ఇక బట్టు రాజశేఖర్ (ఎర్దండి) సుంకిటి వినోద్ (మూల రాంపూర్) పులి అరుణ్ (మెట్‌పల్లి) (రౌడీ షీటర్)లు పరారీలో ఉన్నారు. కాగా..నిందితుల నుండి 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అందులో గతంలో వారు చేసిన బ్లాక్ మెయిల్ వీడియోలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని, ఇటువంటి మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్‌పల్లి పోలీసులు హెచ్చరించారు.

### అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త

### ( మెట్ పల్లి సి.ఐ. హెచ్చరిక )

ఈ సందర్భంగా సి.ఐ. వి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, సోషల్ మీడియా లేదా అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఎవరైనా ఇటువంటి వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ ముఠా గుట్టు రట్టు చేసిన సి.ఐ. మరియు వారి బృందాన్ని జిల్లా పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.ఈ సమావేశంలో ఎస్ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# డబ్బుల విషయంలో గొడవ జరిగి దాడిలో వ్యక్తి మృతి

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** జగిత్యాల జిల్లా కేంద్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కరీంనగర్ రోడ్డులోని రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట డబ్బుల లావాదేవీలకు సంబంధించిన వివాదం ప్రాణాంతకంగా మారింది. అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి చెల్లించాలని అడిగిన జగిత్యాల శివారు గోవింద పల్లెకు చెందిన కొలగాని అంజయ్య అనే వ్యక్తిపై దాడి జరగడంతో ఆయన మృతి చెందారు. కొలగాని అంజయ్య మరో వ్యక్తికి అప్పుగా కొంత డబ్బు ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే విషయమై బుధవారం రాత్రి రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు అతడిని కలసి డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటల వాగ్వాదం చోటుచేసుకుంది. ఆగ్రహానికి లోనైన అప్పు తీసుకున్న వ్యక్తి తన కుమారులను అక్కడికి పిలిపించి, అప్పు ఇచ్చిన వ్యక్తిపై దాడికి పాల్పడినట్లు సమాచారం. దాడి తీవ్రతకు బాధితుడు రోడ్డుపై కూలిపోయాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతను తన ద్విచక్ర వాహనంపై హాస్పిటల్ కు వెళ్ళగా అక్కడ చికిత్స మొదలవుతుండగానే మరణించినట్లు డాక్టర్లు ప్రకటించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. దాడికి పాల్పడ్డ వారిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సంఘటనతో నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, స్థానికులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# చెరిగిన దశాబ్దాల స్థావరం..



- చిత్తూరు జిల్లా నుండి పుంగనూరు మున్సిపాలిటీ మార్పు..
- రాయచోటి కేంద్రాన్ని మార్పుపై పెల్లుబెక్కిన ప్రజాగ్రహం..

**నేటి సాక్షి, అన్నమయ్య:** దశాబ్దాల స్థావరం నేటితో చెరిగింది. సుదీర్ఘమైన చరిత్ర కలిగిన చిత్తూరు జిల్లా నుండి విడిపోయి మరో నూతన జిల్లాలో చేరిపోయింది. అదే పుంగనూరు నియోజకవర్గం. దశాబ్దాల చరిత్ర కలిగిన పుంగనూరు నియోజక వర్గ ప్రజలకు చిత్తూరు జిల్లాతో ఉన్న అనుబంధం నేటితో పటాపంచలైంది. నూతనంగా ఆవిర్భవించిన అన్నమయ్య మదనపల్లి జిల్లాలో పుంగనూరు నియోజకవర్గం అవతరించింది. బుధవారం నుండి అన్నమయ్య మదనపల్లి జిల్లాలో కార్యకలాపాలు సాగాయి. ఇంతకు మునుపు అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి నుండి కార్యకర్తలు జరిగేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఎన్నికల్లో భాగంగా మదనపల్లిలో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ గళం పాదయాత్ర చేపట్టిన మంత్రి నారా లోకేష్ బాబు మదనపల్లి జిల్లాను చేస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. కానీ మదనపల్లి ను అన్నమయ్య జిల్లాగా కొనసాగించడం తో మదనపల్లి వాసులు లోలోపల రగిలిపోతున్నారు. జనగణమన అవతరించిన ప్రాంతం. ఎంతోమంది మహోన్నతులు ఏలిన ప్రాంతం. బీటీ కళాశాల అవతరించిన ప్రాంతం. ఇవేవీ కానట్టు అన్నమయ్య మదనపల్లిగా మారుస్తూ నిర్ణయం తీసుకోవడంపై మదనపల్లి వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్, మాజీ శాసనసభ్యులు దేశాయి తిప్పారెడ్డి మీడియా సముఖంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపట్టారు. ఇటు పుంగనూరు చిత్తూరు జిల్లా నుండి విడిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రాయచోటి కేంద్రంగా మార్చడంపై ఆ ప్రాంత ప్రజలు నిరసనలు చేపట్టి తమ గళ్లాన్ని కూటమి ప్రభుత్వానికి వినిపించారు. ఇది కాదన్నట్టు మదనపల్లి జిల్లాను చేశారు. కానీ అన్నమయ్య పేరును తగిలించడంపై మదనపల్లి వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం పుంగనూరులో పర్యటించారు. చిత్తూరు జిల్లా నుండి మదనపల్లి మున్సిపాలిటీలోకి పుంగనూరు మున్సిపాలిటీ మారిన సందర్భంగా పట్టణ ప్రవేశ ద్వారం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన నామకరణ సూచిక పట్టికను పుంగనూరు మున్సిపాలిటీ చైర్మన్ అలీమ్ భాష ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ విచ్చేసి వీరి ఇరువురి చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛమందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పుంగనూరు మున్సిపాలిటీ ప్రవేశ ద్వారా పట్టిక సూచికను అధికారికంగా ఆవిష్కరించారు.

## మూడోసారి బెయిల్ పిటిషన్ దాఖలు



**నేటి సాక్షి, అన్నమయ్య :** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన ములకలచెరువు నకిలీ మద్యం కేసులో మరోసారి మాజీ మంత్రి జోగి రమేష్ బ్రదర్స్‌తో పాటు సహా మిగిలిన నిందితులకు షాక్ తగిలింది. నకిలీ మద్యం కేసులో నిందితులకు మరోసారి కోర్టు రిమాండ్ పొడిగించింది. మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జోగి రమేష్, జోగి రాము సహా మిగిలిన నిందితులను ఎక్సైజ్ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి నిందితులకు జనవరి 12వ తేదీ వరకు రిమాండ్ పొడిగించారు. ఆ తర్వాత వీరిద్దరితో పాటు మిగిలిన వారిని జిల్లా జైలుకు తరలించారు. మరోవైపు జోగి రమేష్ ఇదే కేసులో మరోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఇప్పటికే రెండుసార్లు జోగి రమేష్ బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం ఆ పిటిషన్‌ను ఎక్సైజ్ కోర్టు డిస్మిస్ చేయడం జరిగిపోగా మూడోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేసేందుకు జోగి రమేష్, జోగి రాము సిద్ధమయ్యారు..

## పింఛన్ల పంపిణీ



**నేటి సాక్షి, అన్నమయ్య :** పుంగనూరు పట్టణ పరిధి లోని తూర్పు ముగుసాలలోని టిటిడి కళ్యాణమండపం రోడ్డు నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా విచ్చేసి బయోమెట్రిక్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బయోమెట్రిక్ ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే వేలిముద్ర తీసుకుని నగదును లబ్ధిదారులకు ఇచ్చే కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. వితంతు పెన్షన్ మరియు వృద్ధాప్య పెన్షన్ల పంపిణీని స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటి వద్దనే పెన్షన్ అందుతుందా. ఏ రోజు పెన్షన్ అందిస్తున్నారు. ఎన్ని గంటల సమయంలో పెన్షన్ అందుతుంది. గతంలో ఎంత వస్తుండేది. ఇప్పుడు ఎంతొస్తుందని విచారించి ఆరా తీశారు..

## నట్టల నివారణ మందుల పంపిణీ



**నేటి సాక్షి కొమరం భీం:** ఆసిఫాబాద్ ఈరోజు ఆసిఫాబాద్ నియోజకవర్గ రెబ్బెన మండలం గోలేటి కైర్గుడా గ్రామపంచాయతీలో నటల నివారణ మందులను పాడి రైతులకు అందించిన సర్పంచ్ అజ్మీర సంధ్యాఆత్మరామ్ నాయక్ గ్రామపంచాయతీలో పాడి రైతులకు నటల నివారణ మందును 50 మంది రైతులకు అందించి సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ పాడి పశువులు ఎదగాలంటే వాటికి రోగాలు రాకుండా నివారణ చర్యలు వెటర్నరీ డాక్టర్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది చేపడతామని వారు మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ మరియు వెటర్నరీ అసిస్టెంట్ గ్రామస్తులు రాములు సత్తయ్య గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర వేడుకలు



**నేటి సాక్షి :** ప్రెజెంటేషన్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ప్రధానాచార్యులు రెవ్. సిస్టర్ జ్యోతి గారి ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు, హృదయాన్ని తాకే పాటలు, ఆలోచనలకు దారి చూపే ప్రసంగాలు అందించారు. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా నూతన సంవత్సర సందేశాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రెవ్. సిస్టర్ జ్యోతి గారు మాట్లాడుతూ, "నూతన సంవత్సరం ప్రతి విద్యార్థికి కొత్త ఆశలు, లక్ష్యాలు, విజయాలకు మార్గం కావాలి" అని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక రంగాల్లోనూ ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, నూతన సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానించేందుకు చక్కటి వేదికగా నిలిచాయి.